


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం | 8 జనవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 75

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహళ ఏకాదశి రా.9.23, విశాఖ రా.7.26 వర్జ్యం రా.11.31 నుండి 1.09 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.11.32 నుంచి 1.16 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి

# మోడీ రెడీ

- ఎన్నికల ప్రచారానికి షెడ్యూల్ ఖరారు
- 13న బిహార్ నుంచి మోడీ ప్రచారం ప్రారంభం
- బేగూసరాయ్, బెతియా, ఔరంగాబాద్ ర్యాలీలు
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- సభలలో పాల్గొననున్న అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

*బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకునేందుకు బీజేపీ విస్తృత ప్రణాళికలు రచించింది. అందులో భాగంగానే బహిరంగ సభలతో ముమ్మర ప్రచారం చేపట్టనుంది. జనవరి 13న రాష్ట్ర పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోడీ శ్రీకారం చుట్టనున్నారు.*



2 లో

## ఇండియా

# టార్గెట్ 2024

- 500 స్థానాల్లో కాంగ్రెస్ సర్వే!
- ఇప్పటికే పరిశీలకుల నియామకం
- సీట్ల పంపకం చర్చలకు ముందే నివేదిక
- ఎన్నికలకు సన్నద్ధం కావడానికే ఈ సర్వే

*వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికార బీజేపీని గద్దె దించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందుకోసమే ఇండియా కూటమిలో సీట్ల పంపకానికి ముందే దేశవ్యాప్తంగా 500 లోక్సభ నియోజకవర్గాల్లో సర్వే చేపట్టాలని భావిస్తోంది. దీనికోసం ఏఐసీసీ ఓ పరిశీలకుల కమిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ పరిశీలకులు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సర్వే చేసి, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు నివేదికను సమర్పిస్తారని తెలుస్తోంది.*



2 లో

## అయోధ్య రాముడిపై
# భక్తి గీతం



- భావోద్వేగంగా ఉందంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రధాని
- ప్రముఖ జానపద గాయని గీతా రబారీ ఆలపించిన భక్తి గీతం

## ఈడీ రూ.40 కోట్ల
# నోటీసులపై స్టే



3 లో

- ఎంపీ రఘురామకృష్ణ రాజుకు హైకోర్టులో ఊరట
- విదేశీ పెట్టుబడుల విషయంలో నిబంధల ఉల్లంఘన
- రూ.40 కోట్ల జరిమానా విధిస్తూ ఈడీ నోటీసులు

## కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్




3 లో

*తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. 2024 జనవరి 07 ఆదివారం రోజున నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు.*

## వైసీపీకి ఓటేస్తే జాతికి
# ద్రోహం చేసినట్లే

- జగన్ ఏపీలో విధ్వంసం సృష్టించారు
- రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిద్దాం
- త్వరలో టీడీపీ-జనసేన మేనిఫెస్టో
- హైదరాబాద్ వెలిగిపోతుంటే..అమరావతి వెలవెలబోతోంది
- ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో నిర్వహించిన రా.. కదలి రా.. బహిరంగ సభలో నారా చంద్రబాబు నాయుడు

*వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏపీ 30 ఏళ్లు వెనక్కి పోయిందని, మళ్లీ కోలుకోలేని విధంగా రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి దెబ్బతీశారని మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో నిర్వహించిన రా.. కదలి రా.. బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఓ పక్క హైదరాబాద్ వెలిగిపోతుంటే మరో పక్క అమరావతి వెలవెలబోతోంది. దీనికి కారణం జగన్ రివర్స్ పాలన. ఓ వ్యక్తి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం ఇంతగా నష్టపోయిన పరిస్థితి ప్రపంచంలోనే ఎక్కడా లేదు.*



2 లో

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- నెల రోజుల పాలన, 6 గ్యారెంటీల అమలుపై సమీక్ష
- పాలన ఉజ్వల భవిత వైపునకు అడుగులు
- సంపదను ప్రజలకు పంచడమే లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్



వివరాలు-3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




రాబోయే ఎన్నికల్లో అదే మన ప్రచార గీతంగా వాడుకుందాం సార్

## సీఎం వైఎస్ జగన్
# మౌనం వీడాలి

- జీవో నెంబర్ 2 రద్దు చేయాలి
- అంగన్వాడీల నిరాహార దీక్షలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- రాష్ట్ర వ్యాప్తంగా 27 వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

*పనికి తగ్గ వేతనం ఇవ్వాలని గత 27 రోజులుగా డిమాండ్ చేస్తున్న తమపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అన్యాయమని దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఎస్మా జిఓ కాపీలను ఆదివారం తగులబెట్టారు.*



6 లో

## తెలంగాణలో
# తగ్గనున్న జిల్లాలు



2 లో

- జిల్లాల పునర్విభజనపై రిటైర్డ్ జడ్జితో కమిషన్
- తెలంగాణలో గతంలో పది జిల్లాలు
- టిఆర్ఎస్ ప్రభుత్వం 33 జిల్లాలుగా ఏర్పాటు
- వాటిపై గతంలోనే విమర్శలు సద్విమర్శలు
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక జిల్లా చేయాలని యోచన?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

## బిఆర్ఎస్ సిట్టింగ్‌లకు
# ఫిట్టింగేనా?

- అసెంబ్లి ఎన్నికల్లో ఓటమి తరువాత సైలెంట్
- ఇప్పుడిప్పుడే సౌండ్ పెంచుతున్న నేతలు
- రానున్న పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్
- మాజీ మంత్రి కేటీఆర్ ఇన్‌డైరెక్ట్ సిగ్నల్స్..!

*ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందిన విషయం తెలిసిందే. ఓటమి తరువాత సైలెంట్ అయిన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు.. ఇప్పుడిప్పుడే సౌండ్ పెంచుతున్నారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీ ఆ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది.*



5 లో



## మంగళగిరి ఆలయాల్లో నారా లోకేష్ కుటుంబం ప్రత్యేక పూజలు

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరిలోని ప్రముఖ ఆలయాలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆదివారం ఉదయం తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మిణి, తనయుడు దేవాన్ష్ కలిసి నారా లోకేష్ మంగళగిరిలోని ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ముందుగా మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి కిరీటం అలంకరించి, చెంచు లక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాజ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి, పట్టువస్త్రాలు సమర్పించి, వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు.



# ఇండియా టార్గెట్ 2024

### ● 500 స్థానాల్లో కాంగ్రెస్ సర్వే! ● ఇప్పటికే పరిశీలకుల నియామకం ● సీట్ల పంపకం చర్చలకు ముందే నివేదిక ● ఎన్నికలకు సన్నద్ధం కావడానికే ఈ సర్వే

న్యూఢిల్లీ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికార బీజేపీని గద్దె దించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందుకోసమే ఇండియా కూటమిలో సీట్ల పంపకానికి ముందే దేశవ్యాప్తంగా 500 లోక్సభ నియోజకవర్గాల్లో సర్వే చేపట్టాలని భావిస్తోంది. దీనికోసం ఏఐసీసీ ఓ పరిశీలకుల కమిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ పరిశీలకులు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సర్వే చేసి, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు నివేదికను సమర్పిస్తారని తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించే క్లస్టర్ ఇంఛార్జ్లను నియమించిన తర్వాత ఈ పరిశీలకుల నియామకం జరుగుతందని సమాచారం. అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో పరిశీలకులు, క్లస్టర్ ఇంఛార్జ్ల సహాయాన్ని తీసుకోవచ్చు. అయితే సీట్ల పంపకంపై చర్చించేందుకు ఐదుగురు సభ్యుల 'ఇండియా కూటమి ప్యానెల్' సమావేశం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఈ సర్వే ప్రతిపాదన తీసుకొచ్చింది. ఎన్నికలకు సన్నద్ధం కావడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రారంభంలో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయి. కానీ ప్రస్తుతం ఇండియా కూటమి సీట్ల పంపకం చర్చలు సరైన దిశలో సాగుతున్నాయి. ఈ నెలలోనే సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వస్తుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, బిహార్, ఛత్తీస్గఢ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీకి 37 శాతం ఓట్లు వచ్చాయి. అప్పుడు ప్రతిపక్షాల ఓటు శాతం 63. కానీ అప్పుడు విపక్షాలు ఐక్యంగా లేవు. ఈసారి జేడీయూ, శివసేన వంటి కీలక మిత్రపక్షాలు బీజేపీకి దూరమయ్యాయి. విపక్షాల ఓట్లు ఏకమైతే 2024 ఎన్నికల ఫలితాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయి అని ఆశిశ్ దువా, ఏఐసీసీ మహారాష్ట్ర ఇంఛార్జ్ కార్యదర్శి అన్నారు.

'దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల్లోని పరిస్థితి గురించి మేము తెలుసుకోవాలి. ఒకవేళ సీట్ల పంపకంలో భాగంగా మేము పోటీ చేయని సీటు మాకు వచ్చినా గెలిచేలా సన్నద్ధం కావాలి. అవసరమైతే మా మిత్ర పక్షాలకు సహాయం చేసే స్థితిలో మేము ఉండాలి' అని సీడబ్ల్యూసీ సభ్యుడొకరు అన్నారు. మహారాష్ట్రలోని మొత్తం 48 స్థానాల్లో తమ పార్టీ 23 సీట్లలో పోటీచేయాలనుకుంటున్నట్లు అనధికారికంగా మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలకు కాంగ్రెస్ చెప్పిందని తెలుస్తోంది. బంగాల్లో 12 (42), బిహార్లో 12 (40) స్థానాల్లో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ గుర్తించినట్లు సమాచారం. ఇక ఉత్తర్ప్రదేశ్లో 15 (80) స్థానాలను అడిగే ఛాన్స్ ఉందట. 2019లో 421 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్



కేవలం 50 సీట్లను మాత్రమే గెలుచుకుంది. ఇండియా కూటమిలో ఏయే పదవులను ఎవరు నిర్వర్తించాలనేది 10-15 రోజుల్లో నిర్ణయిస్తామని ఖర్గే తెలిపారు. కూటమి పక్షాలతో సీట్ల సర్దుబాటు కోసం సమన్వయకర్తలను నియమించామని, అన్ని విషయాలూ ఈ నెలాఖరులోగా కొలిక్కి వస్తాయని చెప్పారు. వారు ప్రతి నియోజకవర్గంలో మిత్రపక్షాలతో చర్చలు జరిపి తొలుత రాష్ట్రస్థాయిలో, తర్వాత జాతీయ స్థాయిలో అవగాహనకు మార్గం సుగమం చేస్తారని చెప్పారు. బిహార్లో మహా కూటమిలో గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించకపోతే తమ పార్టీతోపాటు జేడీయూ సహా అన్ని భాగస్వామ్య పక్షాలపైనా ప్రభావం పడుతుందని కాంగ్రెస్ పేర్కొంది.

# లోక్సభ ఎన్నికల ప్రచారానికి మోడీ రెడీ



### ● ఎన్నికల ప్రచారానికి షెడ్యూల్ ఖరారు ● 13వన బిహార్ నుంచి మోడీ ప్రచారం ప్రారంభం ● బేగూసరాయ్, బెతియా, ఔరంగాబాద్ ర్యాలీలు ● పలు అభివృద్ధి పనులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ● సభలలో పాల్గొననున్న అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

న్యూఢిల్లీ.. బిహార్లోని 40 లోక్సభ స్థానాలను కైవసం చేసుకునేందుకు బీజేపీ విస్తృత ప్రణాళికలు రచించింది. అందులో భాగంగానే బహిరంగ సభలతో ముమ్మర ప్రచారం చేపట్టనుంది. జనవరి 13న రాష్ట్ర పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని బేగూసరాయ్, బెతియా, ఔరంగాబాద్ ర్యాలీల్లో మోదీ పాల్గొననున్నారు. ఆ రోజు పలు అభివృద్ధి పనులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు అని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా వచ్చే రెండు నెలల్లో బిహార్లో విస్తృతంగా పర్యటించనున్నారు. అనేక బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. జనవరి 15వ తేదీ తర్వాత ముమ్మర ప్రచారం ఉంటుందని సమాచారం. సీతామర్హి, మధేపురా, నలందాల్లో అమిత్ షా పాల్గొననుండగా, సీమాంచల్లో జేపీ నడ్డా పర్యటించనున్నారు.

**బిహార్పై స్పెషల్ ఫోకస్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీల కూటమి 'ఇండియా'లో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. విపక్షాల తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రేసులో కూడా నీతీశ్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఆ రాష్ట్రంపై బీజేపీ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో బీజేపీ అగ్రనేతలు భారీ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో ఆ బాధ్యతలను పార్టీ రాష్ట్ర నాయకుడు చౌదరికి అప్పగించింది అధిష్ఠానం.

# భూటాన్ రాజ కుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా

### తాజాగా వెలుగులోకి వచ్చిన ఉపగ్రహ చిత్రాల్లో గుర్తింపు

న్యూఢిల్లీ: చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్షిప్లు నిర్మించడం మొదలుపెట్టింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈ విషయాన్ని చెబుతున్నాయి. దీనిపై యూనివర్సిటీ ఆఫ్ లండన్కు చెందిన ఎస్ఓఏఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ స్పందించారు. అక్కడి (భూటాన్లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగ ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.


2020 నాటి ఉపగ్రహ చిత్రాలతో పోలిస్తే బెయిల్ ఖెన్పజోంగ్ ప్రాంతం పూర్తిగా మారిపోయింది. ఇక్కడ భారీ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. లోయల్లో కూడా నిర్మాణాలున్నాయి. తాజాగా చాతమ్ హౌస్ జియో ఇంటెలిజెన్స్ పరిశోధకులు మాట్లాడుతూ భూటాన్ రాజ కుటుంబం పూర్వీకుల వారసత్వం ఈ పర్వతాల్లో ఉంది. ఇప్పుడు చైనాను ఆపేంత శక్తి ఆ ప్రభుత్వానికి లేదు అని పేర్కొన్నారు.

ఇటీవల జకర్లుంగ్ లోయలో డ్రాగన్ చేపట్టిన అక్రమ నిర్మాణాల ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ఒకవైపు సరిహద్దు వివాదంపై భూటాన్తో అధికారికంగా చర్చలు జరుపుతూ.. మరోవైపు దాని భూభాగంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ చైనా ద్వంద్వ వైఖరి అనుసరిస్తోంది. భారత్, చైనా సైనికుల మధ్య 2017లో తీవ్ర సైనిక ప్రతిష్టంభన నెలకొన్న డోక్లామ్



సరిహద్దులోని భూటాన్ భూభాగంలో కట్టడాలను చైనా చురుగ్గా కొనసాగిస్తూ పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

### మేలు జరిగితేనే ఓటేయండని అడిగే
# దమ్మున్న నేత జగన్
### ఎంపి విజయసాయిరెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నా పాలనలో మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని చెప్పగలిగిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్ మాత్రమేనని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాలుగేళ్లలోనే రూపు రేఖలు మారిన విజయవాడ : విజయవాడ ఇప్పుడు పేరెన్నికగన్న నగరాలకు దీటుగా రూపుదిద్దుకుంటుందని, ఒకవైపు ఫ్లైఓవర్లు,మరోవైపు బైపాస్ రహదారుల నిర్మాణంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వాణిజ్యపరంగా విజయవాడ నగరం కేవలం నాలుగేళ్లలో ఊహించని అభివృద్ధికి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోందని, ప్రతి ఏడాది కృష్ణా నది వరదనీటి ప్రవాహం వల్ల ముంపుతో బాధపడుతున్న నగరవాసులకు రక్షణ గోడతో పూర్తిస్థాయి ఉపశమనం లభించిందని ఆయన అన్నారు.. నగరం నడిబొడ్డున ఠీవీ గా నిలిచిన అంబేద్కర్ విగ్రహం. అభివృద్ధి అంటే ఇది అన్నట్లు మనందరికీ చూపిస్తోందని, మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసుపోని రీతిలో విజయవాడ రూపులేఖలు మారిపోయాయని చెప్పారు.

## ప్రధాని మోడీతోనే బీసీలకు న్యాయం
### ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : బీసీ కమిషన్ను 102 రాజ్యాంగ సవరణ తీసుకు వచ్చి చట్టబద్ధత కల్పించిన ఘనత బీజేపీకే చెందుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. జగన్ పాద యాత్రలో అనేక వాగ్దానాలు చేశారని, రాష్ట్రంలో బీసీ కమిషన్కు ఎందుకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ఆమె ప్రశ్నించారు. నాలుకకు నరం లేదు కాబట్టి, ఎటుపడితే అటు మడత పెడుతూ తన బీసీలని ఏ హక్కుతో అంటున్నారని పురందేశ్వరి అన్నారు. ఆనాడు బీసీలకు ఎన్టీఆర్ ఎలాంటి న్యాయం చేశారో, నరేంద్ర మోడీ అదే తరహాలో బీసీలకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని ఆమె తెలిపారు. బీసీలకు బీజేపీ పాఠశాల్లో కూడా 27శాతం రిజర్వేషన్ కల్పించిందని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## కవయిత్రి లక్ష్మికి సాహితీ సాగర్ పురస్కారం



కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : డా. బి. అర్. అంబేద్కర్ జిల్లా ఐ. పోలవరంకు చెందిన ప్రజా చైతన్య సాంస్కృతిక సంస్థ ప్రతి యేట సాహిత్యంలో కృషికి ఇస్తున్న సాహితీ సాగర్ పురస్కార ఈ ఏడాది కాకినాడకు చెందిన ప్రముఖ కవయిత్రి ఎం. లక్ష్మి కి లభించింది . లక్ష్మి గత నాలు గు సంవత్సరాలు గా కవితలు రాసి, అనేక పురస్కారాలు అందుకున్నారు. ఈమె రామ చంద్ర పురం ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## వైసీపీ నేతలు మాతో టచ్లో ఉన్నారు



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : మాజీ క్రికెటర్ అంబటి రాయుడును అధికార పార్టీ ఐదు రోజులకే డకౌట్ చేసిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. రాయుడు మాత్రమే కాదు ఇంకా చాలా మంది హేమాహేమీలు వైసీపీ నుంచి బయటకు రాబోతున్నారని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఆయన టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక చైతన్యయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీలో చేరేందుకు చాలామంది సంప్రదిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆందోళన చేయని కార్మికుడే లేడని అన్నారు. కార్మికుల కష్టాలు తెలుసుకోవడానికే ఈ బస్సు యాత్ర చేపట్టామని వివరించారు. పార్టీ మేనిఫెస్టోలో కార్మికుల సమస్యలను, టీడీపీ పరిష్కార మార్గాలను పొందుపరుస్తామని తెలిపారు. కాగా, కార్మిక చైతన్య బస్సు యాత్ర టెక్కలి నుంచి కుప్పం వరకు 26 రోజుల పాటు 92 నియోజకవర్గాలలో సాగుతుందని టీఎన్టీయూసీ రాష్ట్ర

## అయోధ్య రాముడిపై భక్తి గీతం

### ● భావోద్వేగంగా ఉందంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రధాని ● ప్రముఖ జానపద గాయని గీతా రబారీ ఆలపించిన భక్తి గీతం




డిల్లీ: అయోధ్యలో జనవరి 22న రామ మందిర ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో రాముడిపై.. పలువురు గీతాలు, భజనలను రూపొందిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. వాటిలో తనకు నచ్చిన వాటిని ప్రధాని మోదీ ( ) ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ.. గాయకులను ప్రశంసిస్తున్నారు. గుజరాత్కు చెందిన ప్రముఖ జానపద గాయని గీతా రబారీ శ్రీ రామ్ ఘర్ ఆయే పేరుతో ఆలపించిన గీతాన్ని ప్రధాని షేర్ చేస్తూ ఆమెను అభినందించారు. అయోధ్యలో శ్రీరాముడి రాక కోసం ఎదురుచూపులు ముగిశాయి. దేశవ్యాప్తంగా రాముడి ప్రాణప్రతిష్ఠ కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు. రాముడికి స్వాగతం పలుకుతూ గీతా రబారీ ఆలపించిన గీతం ఎంతో భావోద్వేగంగా ఉంది అని మోదీ ట్వీట్ చేశారు.

## ఢిల్లీ స్కూల్స్: శీతాకాల సెలవులు పొడిగింపు

డిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో చలి తీవ్రత మరింత పెరుగుతోంది. ఈక్రమంలో ఇప్పటికే శీతాకాలం సెలవులను పొడిగించారు. అయితే మరోసారి స్కూళ్లకు శీతాకాలం సెలవులను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఢిల్లీ విద్యాశాఖ. పాఠశాలల పునఃప్రారంభంపై ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలు అంటే 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు మరో వారం పాటు సెలవులు పొడిగించామని తెలిపింది. 6వ తరగతి నుంచి ఆ పై తరగతుల విద్యార్థులకోసం తిరిగి స్కూళ్లు తెరవబడతాయని చెప్పింది. అయితే ఉదయం 8 గంటల కంటే ముందు, సాయంత్రి 5 గంటల తర్వాత స్కూళ్లు నడపకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# వైసీపీకి ఓటేస్తే జాతికి ద్రోహం చేసినట్లే



### ● జగన్ ఏపీలో విధ్వంసం సృష్టించారు ● రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిద్దాం ● త్వరలో టీడీపీ-జనసేన మేనిఫెస్టో ● హైదరాబాద్ వెలిగిపోతుంటే.. అమరావతి వెలవెలబోతోంది ● ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

తిరువూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏపీ 30 ఏళ్లు వెనక్కి పోయిందని, మళ్లీ కోలుకోలేని విధంగా రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి దెబ్బతీశారని మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా కదలి రావాలని పిలువునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో నిర్వహించిన రా.. కదలి రా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఓ పక్క హైదరాబాద్ వెలిగిపోతుంటే మరో పక్క అమరావతి వెలవెలబోతోంది. దీనికి కారణం జగన్ రివర్స్ పాలన. ఓ వ్యక్తి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం ఇంతగా నష్టపోయిన పరిస్థితి ప్రపంచంలోనే ఎక్కడా లేదు. ఒక అసమర్థుడు అధికారంలోకి వస్తే కొంతవరకు నష్టం కలుగుతుంది. దుర్మార్గుడి పాలనలో రాష్ట్రంలో తిరిగి కోలుకోలేని విధంగా దెబ్బతింది. ఈ రాష్ట్రంలో నాతో సహా అందరూ బాధితులే. అరాచక పాలనకు చరమగీతం పాడాలని కోరుతున్నానన్నారు. మూడు నెలల్లో రైతు రాజ్యం : ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్గా ఉండాలనేది నా ఆకాంక్ష. తెలుగు ప్రజలు ప్రపంచ రాజకీయాల్లో రాణించే పరిస్థితి వస్తుంది. తెలుగుజాతి గ్లోబల్ నాయకులుగా ఎదిగేందుకు టీడీపీ ఉపయోగపడింది. వైసీపీకి ఓటేస్తే జాతికి ద్రోహం చేసినట్లవుతుంది. రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసేశారు. ధాన్యం రైతులు దగాపడ్డారు. అప్పుల్లో రాష్ట్ర రైతులు అగ్రస్థానంలో ఉన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది. రైతుల బతుకులు బాగుపడాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలి. సైతాన్ ప్రభుత్వం పోవాలి..రైతే రాజుగా మారాలి. మూడు నెలల్లో రైతు రాజ్యం వస్తుందన్నారు.

**మా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకొంటారు :** ఐదేళ్లు ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా చేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. రుషికొండను బోడిగుండు చేసి రూ.500కోట్లతో ప్యాలెస్ కట్టారు. ఏపీ రాజధానిగా అమరావతే ఉంటుంది. మా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకొనే రోజు వస్తుంది. టీడీపీ హయాంలో ఉద్యోగాలు వస్తే జగన్ గంజాయి తెచ్చారు. యువతను మత్తులో ఉంచి ఏమైనా చేయాలనుకుంటున్నారు. మీ భవిష్యత్తుకు నేను గ్యారంటీ ఇస్తా. రాష్ట్రంలోని యువతను ప్రపంచంలో నంబర్ వన్గా మారుస్తానన్నారు. త్వరలో టీడీపీ-జనసేన మేనిఫెస్టో : దొంగ ఓట్లు చేర్పించి గెలుస్తామని వైసీపీ నేతలు అనుకుంటున్నారు. ఆ పార్టీ ఆటలు సాగవని గుర్తుంచుకోవాలి. సంక్షేమ పథకాలకు నాంది పలికింది టీడీపీ. జగన్ పాలనలో వంద పథకాలను రద్దు చేశారు. ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని ప్రజలు భావిస్తున్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ పేరిట సూపర్ సిక్స్ అందిస్తాం. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల భృతి అందిస్తాం. అన్నదాత కింద రైతులకు రూ.20వేలు అందజేస్తాం. జయహో బీసీ కింద ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేస్తాం. టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో త్వరలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు.

అంబటి రాయుడును మోసగించారు : సొంత పార్టీ ఎమ్మెల్యేలను జగన్ నమ్మడం లేదు. ప్రజలు ఆయన్ను నమ్మట్లేదు. ఎమ్మెల్యేలను బదిలీ చేసిన సందర్భాలు గతంలో లేవు. గుంటూరు ఎంపీ టికెట్ పేరుతో అంబటి రాయుడును మోసగించారు. ఆ టికెట్ను మరొకరికి కేటాయించడంతో ఆయన వైసీపీ నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రజలకు సేవ చేసిన వారికి వైసీపీ సీట్లు ఇవ్వలేదు. నన్ను, పవన్, లోకేశ్ను దూషిస్తేనే టికెట్లు ఇస్తున్నారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజల్లో చైతన్యం తేవాలి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అందరూ సిద్ధం కావాలని చంద్రబాబు పిలువునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిద్దాం : ప.గో.: రా.. కదలిరా.. రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిద్దామని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలువునిచ్చారు. ఆదివారం ఆచంట రా.. కదలిరా సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచే టీడీపీ-జనసేన జైత్రయాత్ర మొదలవుతుందని తెలిపారు. ప.గో. జిల్లాలో 15 స్థానాలు టీడీపీ-జనసేన పార్టీవేనని చెప్పారు. ఏపీలో వైసీపీ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో ఒక్కరైనా సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. జగన్ సినిమా అయిపోయిందని, మాయమాటలు చెప్పి ఏపీ ప్రజలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. జగన్ ఏపీలో విధ్వంసం సృష్టించారు : వ్యవస్థలను జగన్ సర్వనాశనం చేశాడని, రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని పిలువునిచ్చారు.



## కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. 2024 జనవరి 07 ఆదివారం రోజున నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. కేసీఆర్‌ను పరామర్శించిన అనంతరం నరసింహన్ దంపతులు కాసేపు ఆయన కుటుంబసభ్యులతో ముచ్చటించారు. గతేడాది డిసెంబర్ లో ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌజ్ లోని బాత్రూమ్ లో కేసీఆర్ జారిపడటంతో తుంటి ఎముక విరిగింది. దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటినుంచి కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ ను పలువురు పరామర్శించేందుకు వస్తున్నారు. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు గవర్నర్ గా వ్యవహరించిన నరసింహన్ రాష్ట్రం విడిపోయాక కూడా గవర్నర్ గానే కొనసాగారు. 2014 నుంచి 2019 వరకు రెండు తెలుగు రాష్ట్రాలకు గవర్నర్ గా కొనసాగారు.

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

**● నెల రోజుల పాలన, 6 గ్యారెంటీల అమలుపై సమీక్ష ● పాలన ఉజ్వల భవిత వైపునకు అడుగులు ● సంపదను ప్రజలకు పంచడమే లక్ష్యం ● సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ ఈ నెల 8న (సోమవారం) భేటీ కానుంది. నెల రోజుల పాలన, 6 గ్యారెంటీల అమలుపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా, వాటి ప్రాసెస్ సహా అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కార్యాచరణ రూపొందించడం సహా పలు కీలక అంశాలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆదివారానికి (జనవరి 7) సరిగ్గా 30 రోజులు పూర్తైంది. పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఇచ్చిన హామీల్లో రెండింటిని ప్రభుత్వం అమలు చేసింది. 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం బీమా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచింది. మిగిలిన గ్యారెంటీల అమలు కోసం 'ప్రజాపాలన' ద్వారా దరఖాస్తులు స్వీకరించింది. గ్రామాల్లో గ్రామ సభలు, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. గడేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకూ 8 రోజుల పాటు ఈ ప్రక్రియ జరగ్గా మొత్తం 1,24,85,383 అర్జీలు వచ్చాయి. అన్ని దరఖాస్తుల ఎంట్రీని ఈ నెల 17 నాటికి పూర్తి చేసి అనంతరం అర్హతను బట్టి ఆయా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేలా మంత్రివర్గం సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులంతా స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే కేబినెట్ భేటీలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఇవే కాక టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన, ఉద్యోగాల భర్తీ, ఇతర ముఖ్యాంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 30 రోజులు పూర్తైన సందర్భంగా రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు.

ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చిందని పాలన ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందని అన్నారు. 'సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చింది. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ.. పాలనను ప్రజలకు చేరువ చేస్తూ.. అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది. పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, చైతన్యపు తెలంగాణ కోసం పట్టుదలతో సాగిన ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగింది. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తా - మీ రేవంతన్న' అంటూ ట్వీట్ చేశారు.

తెలంగాణ ప్రజల కలలను నిజం చేయడం సహా ఇచ్చిన హామీలను అమలు నెరవేర్చడానికి కృషి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

30 రోజుల పాలన కాంగ్రెస్ పాలనపై ఆయన ట్వీట్ చేశారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు.

అప్పులను అధిగమించి సంపద సృష్టించి పేదలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని చెప్పారు.

ఎలాంటి భేషజాలకూ పోకుండా.. విభజన హామీల అమలు కోసం కేంద్రానికి విన్నవిస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రజా సంక్షేమం, పాలన, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రిగా నెలరోజులు పూర్తి చేసుకున్నారు రేవంత్ రెడ్డి ఈ 30 రోజుల పాలన తనకు సంతృప్తిని కలిగించిందని సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ అని రాసుకొచ్చారు. తన పాలనపై సీఎం రేవంత్ హ్యాపీగా ఉన్నారు. తాము ప్రజా సేవకులమే తప్ప పాలకులం కాదు అని సీఎం రేవంత్ స్పష్టంచేశారు. నెలరోజుల పాలన తనకు కొత్త అనుభూతిని కలిగించిందని అభిప్రాయ పడ్డారు. పేదలు, యువత, ఆడబిడ్డల మోహాల్లో ఆనందం చూశానని, రైతులకు భరోసా ఇచ్చామని ప్రస్తావించారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామని, పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, నగరాల అభివృద్ధికి పాటుపడతామని వివరించారు. రాష్ట్రంలో మత్తు లేకుండా చేసేందుకు ప్రయత్నించామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. బెల్ట్ షాపుల మూసివేత నిర్ణయం గురించి పరోక్షంగా ట్వీట్‌లో ప్రస్తావించారు. తనను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు మరింత బాధ్యతగా ఉంటానని స్పష్టంచేశారు. మొత్తానికి నెలరోజుల పాలనపై సీఎం రేవంత్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చుంటే బాగుండేది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గతేడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి ఉంటే బాగుండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి తప్పులు చేయమని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ కు ఓటేసిన వాళ్లు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారని చెప్పారు. జహీరాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుందని చెప్పిన కేటీఆర్. ఎక్కువ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పులను చూపించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. జిల్లాల సంఖ్య తగ్గించేందుకు సీఎం రేవంత్ కమిషన్ వేస్తామంటున్నారు. కొత్త జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు.

# ఈడీ రూ.40 కోట్ల నోటీసులపై స్టే



**● ఎంపీ రఘురామకృష్ణరాజుకు హైకోర్టులో ఊరట ● విదేశీ పెట్టుబడుల విషయంలో నిబంధల ఉల్లంఘన ● ఆర్బీఐ అనుమతి లేకుండా మరో కంపెనీకి ట్రాన్స్‌ఫర్ ● రూ.40 కోట్ల జరిమానా విధిస్తూ ఈడీ నోటీసులు**

ఫెమా నిబంధనలు ఉల్లంఘించారని నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఇచ్చిన నోటీసు అమలుపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. జరిమానాగా విధించిన రూ.40 కోట్ల చెల్లింపుతో సహా నోటీసు అమలును 6 వారాలు నిలిపివేస్తూ హైకోర్టు శనివారం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది. మారిషస్‌కు చెందిన స్ట్రాటజిక్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్స్ నుంచి వచ్చిన పెట్టుబడులను ఆర్బీఐ అనుమతిలేకుండా వేరే కంపెనీని బదలాయించారనే ఆరోపణలతో రఘురామపై కేసు నమోదయ్యింది. ఆయనకు చెందిన ఇండ్ భారత్ సన్ ఎనర్జీ రూ.202 కోట్లు పెట్టుబడులుగా పొందిన రెండో రోజే ఇలా చేసిందని ఈడీ ఆరోపించింది. ఎన్నారై పెట్టుబడులను మరో కంపెనీకి మళ్లించాలంటే ఆర్‌బీఐ అనుమతులు అవసరని, కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా నిధుల బదలాయించినట్టు పేర్కొంది. ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న కారణంగా ఇండ్ భారత్ సన్ ఎనర్జీ సంస్థ డైరెక్టర్‌గా ఉన్న రఘురామకు రూ.40 కోట్ల జరిమానా విధిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రఘురామకృష్ణరాజు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. ఎంపీ రఘురామ తరపు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది విక్రమ్ పూసర్ల.. కంపెనీ డైరెక్టర్ పదవికి పిటిషనర్ రాజీనామా చేశారని చెప్పారు. కంపెనీకి పంపిన నోటీసులు అందకపోగా మారిన చిరునామాల ప్రకారం ముంబయిలోని ప్రస్తుత డైరెక్టర్లకు అందాయని తెలిపారు. పిటిషనర్‌కు తెలియకుండా జరిగిన దానికి జరిమానా విధించడం అన్యాయమని వాదించారు. దీనికి కౌంటర్‌గా ఈడీ తరపు న్యాయవాది.. పిటిషన్ విచారణార్హం కాదని, పిటిషనర్‌కు ప్రత్యామ్నాయం ఉందని తెలిపారు. ఇరు పక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి కేసు నమోదైన ఆరేళ్ల తరువాత ప్రొసీడింగ్స్ జారీ చేశారని, ప్రొసీడింగ్స్‌ను గరిష్ఠంగా ఏడాదిలో లోపు జారీ చేయాల్సి ఉందని చెప్పారు. ఇందులో జాప్యానికి కారణాలనూ పేర్కొనకపోవడంతో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

## ఘనంగా కొమురవెల్లి మల్లన్న కల్యాణోత్సవం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలో కొలువుదీరిన కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. కల్యాణోత్సవంలో భాగంగా ఆలయంలో దృష్టి కుంభం కార్యక్రమం పూర్తయింది. ఉజ్జయిని పీఠాధిపతి పర్యవేక్షణలో వేద పండితులు, పురోహితులు వివాహ తంతును నిర్వహించారు. మల్లికార్జున స్వామికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రభుత్వం తరఫున మంత్రులు మల్లికార్జున స్వామివారికి, ఇరువురు అమ్మవార్లకు కట్నాలు, బంగారు కిరీటాలు అందజేశారు. ఇరువురు అమ్మవార్లకు మళ్లీ కల్యాణం వరకు బంగారు కిరీటాలు ప్రభుత్వం తరఫున చేయిస్తామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు.

# తెలంగాణలో తగ్గనున్న జిల్లాలు



**● జిల్లాల పునర్విభజనపై రిటైర్డ్ జడ్జితో కమిషన్ ● తెలంగాణలో గతంలో పది జిల్లాలు ● టీఆర్ఎస్ ప్రభుత్వం 33 జిల్లాలుగా ఏర్పాటు ● వాటిపై గతంలోనే విమర్శలు సద్విమర్శలు ● ప్రభుత్వ మారడంతో జిల్లాల మార్పుపై నిర్ణయం ● ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక జిల్లా చేయాలని యోచన? ● సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ ఆవిర్భావం సమయంలో పది జిల్లాలు ఉండగా పరిపాలన సౌలభ్యం పేరిట వాటి సంఖ్యను 33కు పెంచింది. ఆ సమయంలో మేధావులు ఆలోచన లు తీసుకోకుండా పగడ్బందీ వ్యూహంతో జిల్లాలు ఏర్పాటు చేయలేదు. దాంతోనే మరోసారి కొత్త జిల్లాల పునర్విభజన అంశం తెరపైకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసిన విధంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక జిల్లా ఏర్పాటు చేస్తే ఆమోదయోగ్యంగా ఉంటుందని మేధావులు సూచించినట్లు సమాచారం. కొత్త జిల్లాలలతో పాటు రెవెన్యూ డివిజన్లు, మండలాలు కూడా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగా సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టి నేటికి నెల రోజులు పూర్తవుతుంది. ఈ నెలరోజుల్లో తనదైన మార్కు పాలనతో రేవంత్ ముందుకు వెళ్తున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తూ.. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుపై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో జిల్లాల విభజన సరిగా జరగలేదనీ అభిప్రాయపడ్డారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన రేవంత్ రెడ్డి జిల్లా విభజనపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఓ కమిషన్ ఏర్పాటు చేసి శాస్త్రీయంగా అధ్యయనం చేస్తామన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో కూడా చర్చిస్తామన్నారు. జిల్లాలే కాకుండా రెవెన్యూ డివిజన్లు, మండలాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా ఏర్పాటు చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు కూడా గందరగోళంలో ఉన్నారని అందుకే కమిషన్ ఏర్పాటు చేసి, ఆ రిపోర్టు వచ్చాక ప్రజాభిప్రాయాన్ని కోరతామని అన్నారు. జిల్లాలపై అసెంబ్లీలోనూ చర్చిస్తామన్నారు.

'ప్రస్తుతం తెలంగాణలో 33 జిల్లాల పేర్లు చెప్పలేని పరిస్థితి ఉంది. ఒక జిల్లాలో మూడునాలుగు జడ్పీటీసీలు మాత్రమే ఉన్నాయి. జడ్పీ సమావేశం నిర్వహిస్తే ముఖాముఖాలు చూసుకోవటం తప్ప మరేమీ ఉండట్లేదు. ఒక ఎంపీ నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలున్నాయి. అవి కూడా మూడునాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఆ ఎంపీ ఏదైనా చేయాలంటే ఆ మూడు నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడాల్సి వస్తుంది. జిల్లాలు, మండలాల విభజనపై బడ్జెట్ సమావేశాల్లో చర్చిస్తాం. దీనికోసం సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జితో కమిషన్ వేస్తాం. ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకొంటాం.' అని రేవంత్ రెడ్డి అన్నారు. అయితే రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాల సంఖ్య తగ్గుతుందనే ప్రచారం జరుగుతోంది. తక్కువ జనాభా జిల్లాలను పాత జిల్లాల్లోనే కలిపేయనున్నట్లు తెలుస్తోంది. కమిటీ ఏర్పాటు తర్వాత వచ్చి నివేదికను బట్టి నిర్ణయం ఉంటుందంగా ఒక వేళ జిల్లాలను తగ్గిస్తే వాటి సంఖ్య ఎంత ఉండనుంది. ఏ జిల్లాలను కలిపేసే అవకాశం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది.

## అభివృద్ధిని ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్ నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్రంలోని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సామాన్యుల సమస్యలు అన్ని సులభంగా పరిష్కారం అవుతున్నాయని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుల ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలను దిగజార్చే విధంగా ఉందని మల్లు రవి మండి పడ్డారు. అసెంబ్లీ సమావేశాల మొదటి రోజునే ప్రతిపక్ష నాయకులు ఎదురుదాడికి దిగారన్నారు. పిల్లి శాపాలు పెట్టడం చూస్తుంటే అధికారం కోల్పోయి ఎంత బాధలో ఉన్నారో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 రోజుల్లోనే విప్లవాత్మక మార్పులు తెచ్చిందని మల్లు రవి అన్నారు. అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేపోతున్నారని ఆయన విమర్శించారు. ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం అనేక సమస్యలపై సమీక్షలు చేసి పరిష్కారాలు చూపుతున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రగ్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి యుద్ధం ప్రకటించారన్నారు. అందుకు అనుగుణంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను పటిష్టం చేశామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మెట్రోను పాత బస్తీతో పాటు నగరమంతా విస్తరిస్తామని తెలిపారు.

## ఫేక్ వార్తను బీజేపీ, కాంగ్రెస్ దుష్ప్రచారం చేసింది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి మాజీ ఎంపీ వినోద్ కుమార్ బీజేపీ, కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఉదయం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. బోయినపల్లి సరిత తన అన్న కూతురు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇచ్చామని ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఫేక్ వార్తను బీజేపీ, కాంగ్రెస్ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిందన్నారు. అసలు తనకు అన్న అంటూ ఎవరు లేరని, ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేసేటప్పుడు క్రాస్ చెక్ చేసుకోవాలని వినోద్ కుమార్ అన్నారు. తీన్మార్ మల్లన్న వార్త ప్రసారం చేసేటప్పుడు తనను వివరణ కోరలేదన్నారు. బోయినపల్లి సరిత ఇంటి పేరు ఒకటైతే తనకు ముడిపెట్టడం కరెక్టా అని ప్రశ్నించారు. కోట్ల రూపాయలు ముంచి పరారైన నీరవ్ మోదీ ఇంటి పేరు మోదీ ఉంటే.. ప్రధానమంత్రి మోదీకీ కూడా సంబంధం ఉన్నట్లా అని నిలదీశారు. ఎంపీ ఎన్నికల్లో లబ్ధి కోసం బండి సంజయ్ దుష్ప్రచారం చేయించడం సరికాదని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు.

## జనవరి 13 నుంచి 16 వరకు కళాశాలలకు సెలవులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలుగు వారి ముఖ్య పండుగ అయిన సంక్రాంతి కోసం ఉభయ తెలుగు రాష్ట్రాలు రెడీ అవుతున్నాయి. విద్య, ఉపాధి, ఉద్యోగం కోసం ఇతర ప్రాంతాలకు వచ్చిన వారు పండుగ స్వస్థలాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో.. తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకే కాకుండా కాలేజీలకూ సెలవులు ప్రకటించింది. జనవరి 13 నుంచి 16 వరకు కళాశాలలకు సెలవులు ఇస్తున్నట్లు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించింది. జనవరి 17న కాలేజీలు తెరుచుకుంటాయని తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, కో-ఆపరేటివ్, టీఎస్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్, బీసీ వెల్ఫేర్, కేజీబీవీలు, ఇన్సెంటివ్ జూనియర్ కాలేజీలతో సహా అన్ని రకాల కాలేజీలకు ఈ సెలవులు వర్తిస్తాయని ఉత్తర్వులు జారీ చేసింది. సంక్రాంతి సెలవుల్లో స్పెషల్ క్లాసెస్ నిర్వహించకూడదని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని కళాశాల యాజమాన్యాలకు ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. కాగా.. హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా జనవరి 12 నుంచి 17 వరకు పాఠశాలలకు సెలవులను ప్రకటించిన విషయం తెలిసిందే. సెలవుల అనంతరం ఫార్మేటివ్ అసెస్‌మెంట్-4 జరగనుంది.

## దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందని బీజేపీ సీనియర్ నేత డీకే అరుణ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు సీబీఐ విచారణ కోర్ని కాంగ్రెస్.. ఇప్పుడెందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. జ్యూడిషియల్ ఎంక్వయిరీతో కాలయాపన చేయాలని చూస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ. లక్ష కోట్లకు అంచనాలు పెంచి... వేలకోట్ల అవితికి పాల్పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వం అవినీతిపై సీబీఐతో విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారం చూస్తుంటే కేసీఆర్‌ను కాపాడాలని చూస్తోందని, గతంలో సీబీఐ విచారణ జరిపించాలంటూ చెప్పి.. సీఎం కుర్చీ ఎక్కగానే రేవంత్ రెడ్డి మాట మార్చారని డీకే అరుణ అన్నారు. ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ. 63,000 కోట్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.50 లక్షల కోట్లకు పెంచిందని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జర్పించడం కంటే సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు బయటపడతాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దఎత్తున అవినీతికి పాల్పడిందని గతంలో రేవంత్ రెడ్డి ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు లేఖ రాయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ, కాళేశ్వరం కుంభకోణాలపై దర్యాప్తు చేయించడంలో కాంగ్రెస్ జాప్యం చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏదో స్పష్టం చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు.


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం జనవరి 2024

suryaeditpage@gmail.com

## ఎన్నో కథలు....



ఎన్నో అందమైన ప్రేమ కథలు
రోజు పుడుతూనే ఉంటాయి క్రొత్త కథలు
కొన్ని సఫలం మరికొన్ని విఫలం
సఫలమైతే సంతోషం
విఫలమైతే విచారం
కొన్ని కథలకు ఉండదు మజిలి
హృదయం అతి సున్నితం
అద్దం అతి సున్నితం
హృదయమైనజి
అద్దమైన
చివరకు విరిగి ముక్కలు అవుతుంది
హృదయానికి ఉంటాయి కొన్ని ఆశలు
మరికొన్ని మమతలు
ఆశలు అన్ని నెరవేరవు
తలరాతలు అన్ని ఒకేలా ఉండవు
ఆశలు తలరాతలు శత్రువులు
అవి ఎన్నటికీ కలవని రైలు పట్టాలు
సముద్రం ఆటుపోట్లులకు గురౌతోంది
అలలు కనుసైగ చేస్తున్నాయి
ఒడ్డున కూర్చోమంటున్నాయి
మనసులో తుఫాను చెలరేగుతోంది
ఆశలతో పోరాటం కొనసాగుతోంది
నా మనసుకు తెలియలేదు నిజం
చివరి వరకు ఎవరు తోడురారన్న
చేదునిజం
కొందరు దోచుకున్నారు
కొందరు దోచుకోబడ్డారు

**అరుణ డేనియల్**
**9000606889**

## నువ్వే నువ్వే



నాలోని కళని గుర్తించింది నువ్వే
నాలోని భ్రమలను తుంచిందీ నువ్వే
ఇలలో నాకొక గుర్తింపు తెచ్చింది నువ్వే
కలం పట్టి ముందుకు నడిపింది నువ్వే

నా కథలలో పాత్రల కదలిక నువ్వే
నా కవితలో ప్రాసకు ప్రాణం నువ్వే
నా రచనలను రక్తికట్టించింది నువ్వే
నా వర్ణనలకు వన్నెలద్దింది నువ్వే

నా కళ్ళలో కాంతిని నింపింది నువ్వే
నా ఆలోచనలకు పదును పెట్టింది నువ్వే
నన్ను మురిపించే మధుర మాటలు నువ్వే
నాకు మన్నన పెంచింది నువ్వే

నువ్వుకాదంటే కలం కదలదంతే
నువ్వు లేకుంటే మట్టి బొమ్మనంతే
నువ్వు లేని జన్మ నాకొక వింతే
ఓ చదువులమ్మా!నీకు వేనవేల వందనాలమ్మ

**ధూళిపాళ్ళ మాధవికిషోర్**
**9949735253**


## జ్ఞాపకాల ముద్ద



రోలు, రోకలి
ఈ మాటలు వినగానే
ఎవరికైనా
అమ్మ గుర్తొస్తుంది
నానమ్మ గుర్తొస్తుంది
అమ్మమ్మ గుర్తొస్తుంది
అంతేనా
మరిచిపోయిన
మరలిపోయిన
బాల్యం కూడా గుర్తొస్తుంది
రోట్లో నూరిన
పచ్చడి రుచి చూసి
ఎన్నాళ్ళు అయిపోయిందో
ఎన్నేళ్లు అయిపోయిందో
రోట్లో పచ్చడి అనగానే
నోట్లో నీళ్లూరుతున్నాయి కదా
రోటి పచ్చడి అంటే
రుచిది మాత్రమే కాదు
ఆరోగ్యానిది కూడా.....
పిజ్జాలు, బర్గర్ల సంప్రదాయం
కర్రీ పాయింట్ల సంస్కృతి
మన కాంప్లికేటెడ్
జీవితాల్లోకి ఎంటరయ్యాక
చరిత్రపుటల్లోకి నెట్టేశాం
రోటి పచ్చడిని
రోటి పచ్చడి అంటే
ర%శీ%చను గా ఆ పూటకు
కంచంలో వేసుకొని
ఆదరాబాదరాగా
నాలుగు ముద్దలు కలుపుకొని
నమిలి మింగే పదార్థం కాదు
రోటి పచ్చడి అంటే
అది ఒక జ్ఞాపకాల ముద్ద
అది ఒక అనుభవాల నోటి ముద్ద

**ఆకుల రఘురామయ్య**
**9866714551**

## టైమ్ ల్యాప్స్




కాలం అయిపోయింది
ఉన్నంతకాలం దాన్ని వాడి అయిపోయింది
ఇక లేదు రాదు మళ్ళీ
ప్రత్యామ్నాయము లేదు
ఏ కాలాలు లేవు
ఉన్నది ఆ 'కాల' మరణాలే
గుప్పిట్లో కాసింత దాచుకున్నది
నీళ్ళల్లో జారిపోయింది
కాసేపే అనుకున్నా
మొత్తానికి ఆగిపోయింది
ప్రపంచ పటంపై అన్ని గడియారాలు
ఇప్పుడు నిశ్చలత్వంలో ఉంటాయి
వస్తువుల మార్పు ఉండదా
రేపు అవ్వదా
ఇంకో క్షణం గడవదా
పగలే రాత్రి అవుతుందా
రాత్రి సూర్యుడు మొలుస్తాడా
గ్రహాలు కక్షలు కోల్పోయి
ఏ రేఖలను మిగిల్చవు
విశ్వం ఇంకో సూత్రాలపై నడుస్తుంది
అందులోంచి పుడుతుందేమో మళ్ళీ
కాలానికి కాలం ఒక చెల్లని నాణెం
పాత కాలాలు సమయం
ఏ నుదుళ్ళపై ఉండవు
మనం కలిసినప్పుడే పనులు చేసుకోవాలి
మనల్ని నడిపి వృద్ధాప్యం కిటికీలోంచి తొంగి
చూస్తుంది
మరి దేహానికి కాలం వర్తించదా
అరే బాల్యంలోనే ముసలివాడిని అయ్యా
వానప్రస్థంలో పిల్లాన్ని అయ్యా
ఇప్పుడు అన్నీ తిరోగమనంలో
కాదు కాదు కలగాపులగపు సూత్రాలలో
ఇమిడిన సంధి కాలం
కాలానికి తేల్చుకునే పరీక్షాకాలం
పటాపంచలైంది తిరిగి వచ్చేవరకు
ఇది అకాలమో విషమకాలమో లేదా
కాలవిహీనమో తెలియదు...

**- రఘు వగ్గ**
**9603245215ల**

# మానవజాతి అభ్యుదయానికి నియమబద్ధమైన జీవితం నేర్పినదే వేదం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**


## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం- 6

'భూలోకంలో సత్యమే భగవంతుడనీ, సత్యం మీదనే ధర్మం ఆధారపడి ఉందనీ, సత్యం అంటే నిజం చెప్పడం మాత్రమే కాదనీ, సమాజ జీవితం చాలావరకు నిజం మీదనే ఆధారపడి ఉందనీ, ప్రభుత్వ, న్యాయ యంత్రాంగం నిజం చెప్పించడానికే ఏర్పడిందనీ ఒక భావన వుంది. ఇందులోని నిజానిజాలు చర్చనీయాంశమే. దీనికి కారణం లేకపోలేదు. దురదృష్టవశాత్తు, అందరూ భావించిన విధంగా కాకుండా, దానికి భిన్నంగా, ప్రభుత్వ, న్యాయ యంత్రాంగం ఆసాంతం అబద్ధం మీదనే ఆధారపడింది! కార్యనిర్వహణ నిజం చెప్పదు, న్యాయం నిజం చెప్పదు, శాసనం నిజం చెప్పదు, అన్నింటిలోనూ అబద్ధాల సాక్ష్యాలే! ఎవరూ నిజం చెప్పరు.'

'ఈ సమాజం అసత్యాల మీద ఆధారపడి ఉంది. నిజం చెప్తే వ్యవస్థ పేకమేడలా కూలుతుంది. ఇలాగే వుంటుందని వేదాలు ఘోషించాయి. నిజానికి ఈ సమాజంలో విలువలేదు. ఒక ఆదర్శ సమాజాన్ని ఆలోచించాలి. అందరూ నిజమే చెప్తే ఈ వ్యవస్థ సాంతం వృథా అవుతుంది. వ్యర్థం అవుతుంది. పోలీసు, న్యాయ వ్యవస్థకు పని ఉండదు. రాజకీయులూ నిజం చెప్తారు! నిజాయితీగలవారే ఎన్నికవుతారు! ఇది ఆదర్శం! ఇది ఒక స్వప్నం. వేదం కోరిన విధం, విధానం. సామాన్యుడు సాధారణంగా అబద్ధం ఆడడం లేదు. అందువలననే జీవితం సాగిపోతున్నది. జీవితం ఎలా సాగుతున్నది? అని ప్రశ్నించుకుంటే వచ్చే జవాబు, సత్యవాదుల వలనేఅని.'

'ద్రవ్యం వ్యయానికి సంబంధించిన విషయం. ధనం ద్రవ్యం అవుతుంది. ద్రవ్యానిది ద్రవ స్వభావం. ద్రవ్యానికి స్థిరత్వం లేదు. నిలకడ లేదు. ఒకచోట ఉండదు. మారుతుంటుంది. దాన్ని కదలకుండా కట్టిపెట్టేవారు లుబ్ధులు. అంటే వారు ద్రవ్య ప్రకృతికి విరుద్ధం అయిన పని చేస్తున్నారు. ధనం చెలామణిలో ఉండాలి. అందువల్ల అది ప్రజలకు ఉపకరిస్తుంది. ఉత్పత్తిదారుడు మరింత ఉత్పత్తి చేయడానికి ఉపకరిస్తుంది. ఉత్పత్తివల్ల సంపద పెరుగుతుంది. వినియోగదారులు పెరుగుతారు. దాచిపెట్టడం వల్ల ఇవన్నీ నిలిచి పోతాయి. పెట్టుబడి పెట్టడం, బాంకుల్లో దాచడం కూడా సమాజానికి మేలు చేస్తుంది. సంపద వినిమయం పెరుగుతుంది. అది కళ్యాణ కారకం అవుతుంది. లుబ్ధుడు సమాజానికి అపకారం చేస్తున్నాడు. అలుబ్ధుడు అపకారం చేయడం లేదు. జీవనగమనానికి ఉపయోగపడుతున్నాడు'.

'ఉపనిషత్ లోని ఒక శ్లోకం సమస్త విశ్వాన్ని దర్శింప చేస్తుంది. దాని ప్రకారం, ఈ లోకంలోని ధనద్రవ్యాలు, ఆస్తిపాస్తులు, పదవులు అధికారాలు, రాజ్యం, రాచరికం అంతా భగవానుడిదే. అతడే దీనినంతటినీ సృష్టిం చాడు. ఇవి ఎవరివీ కావు. ఈశ్వరుడివి. ఈశ్వరుడు కరుణామయుడు. దయతలచాడు. ఒక్కొక్కటి ఒక్కొక్కరికి ఇచ్చాడు. రక్షించనున్నాడు. అవి తనవి. తన పక్షాన ధర్మకర్తృత్వం నిర్వహించమన్నాడు. అతడు కర్త కాదు, ధర్మకర్త మాత్రమే! ధర్మ, అర్థ, కామాలు పురుషార్థాలు. ఇవి సామాజికాలు. అర్థ కామాలు లౌకికాలు. ఈ రెండూ ధర్మంతో కూడినపుడు న్యాయమవుతాయి. కోరిక కామం అవుతుంది. అది ధర్మాన్ని అనుసరిం చేప్పుడే న్యాయమైన కోరిక అవుతుంది. ప్రకృతి స్వభావం ఇవ్వడం. దానం దైవ స్వరూపం. ఈశ్వరుడు ఒకనికి ధనం ఇచ్చాడు. కొంతమంది నిర్ధనులను సృష్టించాడు. సంపన్నుడి ధనం స్వంత వినియోగానికి కాదు. ఇతర దీనుల, దరిద్రుల, అనాథల, అన్నార్తులకు ఇవ్వడానికి. సంపన్నుడి ధనం ఇలాంటి వారందరికీ చెందాల్సి ఉంది. అలా కాకుండా తానే అనుభవిస్తే వాడు దొంగతనం చేసిన వాడవుతాడు'.



'వేదంలో చెప్పినట్లు యుగాంతం అవుతుంది. వేదాలు మాయం అవుతాయి. అప్పుడు బ్రహ్మ మహర్షులకు అనుమతిచ్చాడు. మహర్షులు ఇతిహాస సహితములైన వేదాలను మరల అందుకున్నారు. మానవ జీవితంలోని ప్రతి అంశం గురించి భారత మేధావులు, ఋషులు, మునులు, విద్వాంసులు చేసినంత అధ్యయనం, పరిశోధన, పరిశ్రమ, కృషి మరెవ్వరూ చేయలేదు. ఇది సత్యం, ఇది నిశ్చయం. ఋషి అనేవాడు మానవాభ్యుదయం కోసం సంసారాన్ని వదిలాడు. అన్యం ఎరుగడు. పరిశోధనే లక్ష్యం. ప్రాపంచిక విషయాలు ఎరుగడు. అంతటి దీక్ష అతడిది. అదే తపస్సు. అతనిని ఎవరూ నియమించలేదు. జీతభత్యాలు ఇవ్వలేదు. స్వచ్ఛందంగా పరిశోధనకు పూనుకున్నాడు. అతను కోరిందేమీ లేదు. కేవలం మానవాభ్యుదయం, మానవ కల్యాణం! మానవ జీవితం సుఖమయం, శాంతియుతం కావాలి. ఇదీ లక్ష్యం. ఇవ్వాల్టి మన ఈ మాత్రపు జీవితానికి మహర్షుల కృషి తపస్సు కారణం!'.

భారతీయులకు కాలం అనాది. అనంతం. అందరికీ అంతే! కాని అన్యులు మూరు లు!! నమ్మలేరు. కాలం అనంతం అయినా మన శాస్త్రజ్ఞులు శాస్త్రీయంగా గుణించి లెక్కలు కట్టారు. పంచాంగం మీద చూస్తే సృష్టి నాది నుంచీ లెక్క కనిపిస్తుంది. శోభకృతు నామ సంవత్సరానికి (అంటే 2023–2024) సృష్టి మొదలై 194 కోట్ల 58 లక్షల, 85,123 సంవత్సరాలైంది. సృష్టి మొదలైన తరువాత 432 కోట్ల సంవత్సరాలకు ప్రళయం వస్తుంది. అప్పుడు సమస్తం జలమయం అవుతుంది. ఆ జలమయ జగత్తు 432 కోట్ల మానవ సంవత్సరాలు ఉంటుంది. అప్పుడు విష్ణువు, శ్రీమన్నారాయణుడు మర్రి ఆకు మీద శయనించేంత వాడవుతాడు. వటపత్రశాయి అవుతాడు. అప్పుడు ఆ స్వామి ఒక్కడే మర్రి ఆకుమీద తేలియాడుతుంటాడు. మళ్లీ సృష్టి ప్రారంభం కావాలి. అప్పుడు స్వామి శేషశయనుడు అవుతాడు. అతని బొడ్డో నుండి తామరపూవు వెలుస్తుంది. దానిమీద చతుర్ముఖ బ్రహ్మ ప్రభవిస్తాడు. విష్ణుదేవుడు బ్రహ్మకు అనేకమైన వేదాలను ఉపదేశిస్తాడు'.

'432 కోట్ల మానవ సంవత్సరాలు వేదాలు నశించలేదు. సృష్టితో పాటు అంతర్థానాలయినాయి. అప్పుడు ఋషులు బ్రహ్మవలన అనుమతించబడ్డారు. ఆ మహర్షులు ఆ విధంగా వేదాన్ని దర్శించారు. కాబట్టి ఋషి వేదానికి ద్రష్ట, దర్శించినవాడు అయ్యాడు. స్మర్తి గుర్తుంచుకున్నవాడు మాత్రమే! కర్త మాత్రం కాదు. వేదవ్యాసుడు వేదకర్త కాదు. అతడు వేదం విభజన మాత్రం చేశాడు. చతుర్ముఖుడు వేదకర్త కాదు. అతనికి ఈశ్వరుడు ప్రసాదించాడు. జగదీశ్వరుడు వేదకర్త కాదు. అతడు కేవలం వ్యక్తపరిచాడు. వేదానికి కర్త లేదు. వేదం అపౌరుషేయం'.

'వేదానికి శ్రుతి, ఆమ్నాయము, ఛందస్సు, స్వాధ్యాయము అని పేర్లు. వేదాన్ని మహర్షులు విననందున, శ్రుతి అన్నారు. వేదం ఛందోబద్ధం. సస్వరం. సమస్త సృష్టినీ ఇముడ్చుకుంది. అప్పటికే అక్షరం ఉన్నది. నిరంతరం అధ్యయనం చేయబడేది ఆమ్నాయం. అవిచ్ఛిన్నంగా సాగుతున్నది ఆమ్నాయం. వేదం ఉపదేశం వలన లభించింది. సస్వర వేదం ఉపదేశం వల్ల మాత్రమే సాధ్యం. సంప్రదాయం ప్రకారం లభించింది. ఇన్ని వేల సంవత్సరాల నుండి తరం నుంచి మరో తరానికి సంక్రమించింది. వేదం మానవజాతికి నియమబద్ధం అయిన జీవితం నేర్పినందున ఛందస్సు అయింది. అయితే ఛందో బద్ధం అయిందని మాత్రం కాదు. ఆదేశించేది, నియమించేది అని అర్థం. వేదం సంప్రదాయంగా వచ్చింది. ఉపదేశించవలసింది. ఈ రెండు గురుముఖతః జరిగేవి. అంతటితో అధ్యయనం ఆగిపోదు. వేద విద్యార్థి తానూ స్వయంగా వేదాన్ని అధ్యయనం, పరిశోధన చేయాలి. అంతకు ముందు తెలియని అర్థాలు, వాస్తవాలు వెలికి తీయాలి. ఇది స్వాధ్యాయం అవుతుంది'.

'ఋషి అతీంద్రియ దర్శి. జ్ఞానేంద్రియాలకు అతీతంగాగా చూడగలడు. సూర్యభగవానుడు సర్వసాక్షి అయినా అతడు చూడలేనిది ఋషి చూడగలడు. దివ్యదృష్టి దివికి సంబంధించినదే. దివ్యదృష్టి దేవతా సంబంధం, జ్ఞాన సంబంధం. జ్ఞానానికి అందనిది లేదు. జ్ఞానం సర్వాన్నీ దర్శించగలది. జ్ఞానం భూత భవిష్యత్తులను దర్శించగలదు. మానవ సమాజాన్ని గురించి భారత ఋషులు ఎంతో అధ్యయనం చేశారు. మానవుడి సుఖ దుఃఖాలను గురించి భారత ఋషులు, తత్త్వశాస్త్ర వేత్తలు, ఆచార్యులు ఎంతగానో పరితపించారు. దుఃఖ నివారణకు ఎంతో కృషి చేశారు. భవిష్యత్తును గురించి ఋషులు చెప్పిన దానికి ఇంటర్నెట్ యుగంలో మనం ఆశ్చర్యపోకుండా ఉండలేం! వేదవ్యాస మహర్షి మానవాళి కోసం తన జీవితాన్ని కప్పురంగా వెలిగించాడు. ద్వాపర యుగాంతంలో రానున్న కలియుగాన్ని గురించి అతని భవిష్యద్దర్శనం అద్భుతం, నిరుపమానం'.


'శ్రీమహాభాగవతం ద్వాదశ స్కంధంలో కలియుగాన్ని గురించి చెప్పబడింది. దాని సంగ్రహ స్వరూపం: కలికాలంలో దినదినం ధర్మం, సత్యం, శౌచం, క్షమ, ఆయువు, స్మృతి లోపిస్తుంటాయి. ధనమున్న వాడే కులీనుడు, ఆచారవంతుడు, గుణవంతుడు, బలవంతుడు, ధర్మపరుడు, న్యాయపరుడు, సర్వ నియంత అవుతాడు. పెళ్లిళ్లలో కులం, శీలం, యోగ్యత కన్నా, వధూవరులు ఒకరికొకరు నచ్చితే వివాహాలు జరుగుతాయి. నిజాయితీ లోపించును. మోసం చేయగలవాడు, అబద్ధాలాడగలవాడు, వ్యవహార దక్షుడవుతాడు. బ్రాహ్మణుడి బ్రాహ్మణత్వం, బ్రహ్మ జ్ఞానం ద్వారా కాకుండా జంధ్యం ప్రదర్శన ద్వారా వ్యక్తమవుతుంది. బ్రహ్మచారులు గాని, సన్యాసులు కాని ఆశ్రమ ధర్మాలు పాటించరు. వేసిన వేషంతో తృప్తి చెందుతారు. వాగినవాడు పండితుడు. అసాధుత్వమే సాధుత్వం, అసౌజన్యమే సౌజన్యం అవుతుంది. స్వీకారమే వివాహము అవుతుంది. దూరాన వున్న బురద గుంటే తీర్థమవుతుంది, వెంట్రుకలు పెంచడం లావణ్యం, కడుపు నింపుకొనుట పురుషార్థం, కుటుంబ పోషణ ఘన కార్యం, యశస్సు కోరుటే ధర్మం అవుతాయి. ఒక సారి పరికించి చూస్తే ఆనాడు ఋషులు చెప్పింది ఎంతటి యదార్థమైనదో తెలుస్తుంది. వారి దివ్య దృష్టికి ఆశ్చర్య పోవడం కన్నా ఏం చేయగలం? ఆనాటి ఋషిది ఎంతటి దివ్య దర్శిత్వం? కొనియాడడానికి పదాలు దొరకడం లేదు! ఆలోచనకు అందడం లేదు!!!'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

# కర్షకుడు కష్టానికి అక్షరీకరణ " రైతు ఆత్మహత్యల గోస "

అతడో సామాజిక బాటసారి . అతడో నవ చైతన్య శీలుడతడు . కష్టాలను , కన్నీళ్లను కౌగిలించుకొని అక్షర కిరణమై వెలుగుతున్న సూర్యుడతడు . బోసి నవ్వులపై బతుకు శిల్పాన్ని చెక్కే స్తపతి అతడు . అంతకుమించి అతడో క్రమశిక్షణ గల ప్రభుత్వ ఉపాధ్యాయుడు .అతడే పులి రాజు .ఒక దీపం ఇతర దీపాలను వెలిగించినట్లు అతడు సమాజానికి దారి దీపమై తన ఆలోచనలను , భావాలను , అభిప్రాయాలను , అక్షరీకరించి "" రైతు ఆత్మహత్యల గోస "" అనే పుస్తకం తో సాహితీవనంలోకి ప్రవేశించి తనదైన ముద్రను వేస్తూ , మట్టి మనుషులపై కొన్ని వ్యాసాల పుష్పాలను పూయించాడు.

బురద నుండి బువ్వను తీసి ప్రపంచానికి పట్టెడన్నం పెడుతున్న కర్షకుడు అప్పుల వలయంలో చిక్కుకొని , ఊపిరి దీపాలు ఆరిపోతూ , రాలిపోతూ , జీవితాలు కూలిపోతూ ,చెట్టుకు వేలాడుతూ అందరిని వదిలేసి అనంత లోకాలకు వెళుతుంటే చలించిపోయిన రచయిత పులి రాజు వారి కుటుంబాలకు బాసటగా నిలిచి హార్ధిక , ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మానవత్వ పరిళమై వికసిస్తున్నాడు .దాదాపు మూడు లక్షల కిలోమీటర్లు సుదీర్ఘ ప్రయాణం చేసి , ఆత్మహత్యలు చేసుకున్న 3000 వేల కుటుంబాలను క్షేత్ర స్థాయిలలో కలిసి వారి బాధలను , వ్యధలను యధావధిగా పూస గుచ్చినట్లు రాసిన పుస్తకమే ఈ "రైతు ఆత్మహత్యల గోస ". ఈ




పుస్తకంలో యదార్ధ గాథలు , చిన్న రైతుల గోసలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు , రైతుల ఆత్మ హత్యలకు గల కారణాలు, ప్రభుత్వాలు చేపట్టిన చర్యల గురించి ,తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాలలో పర్యటించినపుడు బాధిత కుటుంబాలు వెలుబుచ్చిన అభిప్రాయాలు , సమగ్ర మైన డాటా తో ఈ పుస్తకంలో రచయిత చాలా చక్కగా వివరిం చారు . ప్రముఖ ఆర్థికవేత్త " ఏషియన్ డ్రామా " రచయిత గున్నార్ మిర్దాల్ అన్నట్లు "" రైతు అప్పుల్లో పుట్టి , అప్పుల్లో పెరిగి , అప్పుల్లోనే మరణిస్తున్నాడు " అనే వాఖ్యాలు తెలంగాణ మరియు భారతదేశ రైతుల విషయంలో చాలా చక్కగా సరిపోతున్నాయని రచయిత అభిప్రాయ పడ్డారు .,


సబ్బు బిల్లోడు , అగ్గిపుల్లోడు ,సుక్క నీళ్లోడు దర్జాగా ధరలు నిర్ణయించుకుంటాంటే మట్టిని నమ్ముకున్న మట్టి మనుషులు మాత్రం పరాన్న జీవులై బతుకుతున్నారని రచయిత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ముందు మాట పుస్తకానికి అలంకరణ మరియు అర్థాన్నిచ్చింది .అదేవిధంగా సారంపెల్లి మల్లారెడ్డి , పాకాల శ్రీహరిరావు , కె. సజయ ,రాజేందర్ సుంకర మరియు ఉమాసుధీర్ గార్ల ముందు మాటలు పుస్తకాన్ని పూర్తిగా చదివేలా చేశాయి . పులి రాజు ఒక సామాజిక కార్యకర్త నే కాకుండ మంచి రచయితగా కూడా స్థిరపడాలనీ , తన ప్రయాణం చివరి శ్వాస వరకు రైతు నేస్తంగా ఉండాలని అందరం ఆకాంక్షిద్దాం .

**సమీక్షకులు ::: తాటిపాముల రమేశ్ ( తార)**
**7981566031**

# ఆబాల గోపాలం మెచ్చే "వీటో" బాలల నవల

నవల అంటేనే ఆసక్తిని నెలకొల్పే అంశం. వచనంతో కూడి , సుదీర్ఘమైన కథను కలిగి ఉండి ,కల్పనలతో నిర్మించబడినది . నవలలో కథ, కవిత్వం, నాటకం ఉంటాయి . మానవ జీవితాన్ని సమగ్రంగా విశద పరిచేది నవల. ఆంగ్లంలో"నావల్" అంటారు . తెలుగులో "నవల"అనే పేరు పెట్టింది కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి గారు .నవల అంటే "స్త్రీ "అని అర్థం. "మధ్యతర గతి ఇతిహాసం" అని కూడా నవలకు మరో పేరు ఉంది.అద్భుత కల్పనలతో ,వాస్తవానికి దగ్గరగా పాఠక ప్రియులను ఆసక్తి భరితంగా చదివించగలిగేదే నవల. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అంటారు .మరి అన్నం విలువ తెలియనటువంటి , పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా చెత్తకుండీలో అన్నం పడేసి ,షాపుల్లో తినుబండారాలు తినడం ద్వారా, వారి ఆరోగ్యం పాడవుతుందనే చక్కటి విషయాన్ని "వీటో" బాలల నవల ద్వారా విశదీకరించారు రచయిత్రి డాక్టర్ హారిక చెరుకుపల్లి గారు. వృత్తిరీత్యా దంత వైద్యులైన రచయిత్రి గారు రాసినటువంటి నవల ఏకబిగి గా చదివిస్తుంది అనడంలో ఎంత




మాత్రం సందేహం లేదు. హేమ ,నాని ,చంటి ,రవి, రాము మీనత్త పాత్రల ద్వారా నేటి కాలపు విద్యార్థులకు చక్కటి సందేశాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు రచయిత్రి. ఇది వారి గొప్ప ఆశయానికి మచ్చు తునకగా భావించ వచ్చు.

"మీనత్త "నేటితరం పిల్లల నాడీ తెలిసిన సాంకేతిక నిపుణురాలు. తన తమ్ముడైన "రాము" పోషకాహార నిపుణుడు .ఫ్రాన్స్ లో పరిశోధనలు చేసేవాడు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ప్రాణ నష్టంలో ప్రాణాలు కోల్పోయాడు . తను కూడా పరిశోధనలు చేస్తుండేది .తన తమ్ముడు కోల్పోయిన బాధ తనకు తెలుసు. తమ్ముడు ఆశయాన్ని నెరవేర్చగలిగితే , తమ్ముడు తనతో ఉన్నట్టే అని అనుకున్నది మీనత్త .అందుకే అన్ని వదిలేసి ఒక ఊరు చేరుకొని ఒక స్కూల్ దగ్గర చిన్న రూము అద్దెకి తీసుకొని, షాప్ పెట్టడం, తిను బండారాలు అమ్మడం, పాఠశాలలో ఉన్న విద్యార్థులను గమనించి, తినుబండారాలు వారిచేత మాన్పించి , శరీరానికి ఉపయోగపడే పోషకాహారం అన్ని రకాలుగా మంచిది అనే విషయాన్ని పిల్లలకు తెలిసేలా చేసింది. రచయిత గారు కూడా వైద్యులే కాబట్టి వారు తాను చెప్పదలుచుకున్న విషయాన్ని మీనత్త పాత్ర ద్వారా చెప్పించడం అభినందనీయం.

పిల్లలకు నీతులు చెప్తే చాలదు .అందుకే మీనత్త వారికి నచ్చిన రీతిలో కొన్ని నెలలు శ్రమపడి" రియాలిటీ గేమ్" తయారు చేసి తన ఇంటిని ఒక గేమింగ్ జోన్ గా మార్చేసింది. నలుగురు పిల్లలకు నాలుగు రకాల కళ్లద్దాలు ఇచ్చి, ఆ గేమ్ లోని ప్లేయర్స్ గా వారిని ప్రవేశించేలా చేసింది .కళ్లద్దాలకున్న సౌండ్ సిస్టం ద్వారా గేమ్ లో ఉన్న శబ్దాలు వినిపించడం,

మీనత్త తన దగ్గర ఉన్న కంట్రోల్ ద్వారా కథను నడిపించింది. వారిలో తను తీసుకురావాలనుకున్న మార్పును తెచ్చింది. అనుకున్న లక్ష్యాన్ని సాధించింది .ఎందుకంటే నేటి బాలలే రేపటి పౌరులు కదా అని నమ్మిన గొప్ప వ్యక్తి. తప్పనిసరిగా ఈ పుస్తకం ప్రతి విద్యార్థి చేతిలో ఉండాల్సిందే. చదివితే విద్యార్థులలో చక్కటి మార్పు వస్తుంది .ప్రతి పాఠశాలలో, గ్రంథాలయంలో ఉండవలసిన నవల ఇది. విద్యార్థులకు ఉపయోగపడే మరెన్నో రచనలు , కథలు నవలలు వారి కలం నుండి జాలువారాలని కోరుకుంటూ రచయిత డాక్టర్ హారిక చెరుకుపల్లి గారికి అభినందనలు శుభాకాంక్షలు

పుస్తకం ముఖచిత్రం పిల్లలతో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది. పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 64. పుస్తకం ధర 60 రూపాయలు.

**పుస్తక ప్రతులకు:** : డాక్టర్ హారిక చెరుకుపల్లి , 900559913
**పుస్తక సమీక్షకులు:యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

## ఆ చివరి క్షణాలు నీవే!

ఆ క్షణాలు నావి కావు
నా మనస్సు
అతలాకుతలం ఐనా
ఆ క్షణంనేనెక్కడికో
వెళ్లిన సందర్భం
సరిగా గుర్తుకు లేదు
మసక మేఘాలు
కమ్ముకున్నాయి
అంతా పరధ్యానం
గుండెనెవరో
బండకేసి మోదారు
ఇంకా..కొస ప్రాణం
మిగిలే వుంది
నాలోని తను శూన్యంలా
నాది అన్నది
యిక్కడేమి లేదు
నిజమే!
ఎందుకింత ఆరాటం
శూన్యంలోంచి
తొంగి చూస్తే తప్ప
అర్థం కాదులె
తను ఎవరూ?
నా తనువుకి
ఆ చనువుకి
వేసిన మల్లెల బంధం
అబద్ధం
అయితే బావుండు
ఆగిపోయిన ఆ శ్వాస
నా గుండె చప్పుడుగా
వినిపిస్తుంది
ఆ చివరి క్షణాలు
నావి కావునీవే!

**- మామిండ్ల రమేష్ రాజా**
**7893230218**

## నిత్య చైతన్య స్ఫూర్తి

జనసామాన్యం కోసం
దైవం మానుషరూపేణ అన్నట్లు
అవనిలో అవతరించి
నరేంద్ర నామధేయుడవై
పరమహంసకు ప్రియ శిష్యుడవై
జగతికి జగద్గురువై
ఎనలేని యశస్సులార్జించిన
స్వామి వివేకానందా!
ఈ ఆర్షభూమి ఔన్నత్యాన్ని
దశదిశలా చాటి
ప్రపంచాన్నే పరవశింపజేసిన
భారతీయ సమ్మోహనాస్త్రమా
హిందూమత ఘనతని
సహస్ర ముఖాల వ్యాప్తిగావించిన
హైందవ ఝంఝూమారుతమా
అకర్మణ్యులైన యువతను
కర్మణ్యులనుగా మలచిన
నవయుగ వైతాళికుడా
నీ ఉపన్యాసాలతో
జీవిత పరమార్థాన్ని బోధించి
జనతను జాగృతం చేసిన
ఘన ప్రాసంగికుడా
అనతి జీవితకాలంలో
అనంత దివ్యసందేశాలను
జాతికి ప్రసాదించిన
ఉత్కృష్ట పరివ్రాజకుడా
మిథ్యావేదాంతంలో మునిగిపోని
విలక్షణ దార్శనికుడా
తరతరాల ప్రజల హృదయాల్లో
నిత్యచైతన్యాన్ని నింపిన
స్ఫూర్తిప్రదాతా!
నీ సందేశాలే మాకు
అమృతవాక్యాలు
నీ అడుగుజాడలే మాకు దారి
దీపాలు
నీకివే మా వందనాలు%శా
%అభివందనాలు

**పి.వి.ప్రసాద్, 9440176824**

## గర్భమైదానం



అవకతవకల జీవనయానంలో..
ఆత్మసాక్షి కళ్లకే నల్ల గంతలు
జీవితం ఆత్మరహితమే కాదు
అయ్యింది ఆత్మీయరహితం
కూడా
లక్ష్మి ముందు సరస్వతి
వెలవెల..
నీతి న్యాయాలు విలవిల
స్వార్థం పెద్దపీట వేసుకొని..
నవ సమాజాన్ని నడిపిస్తోంది !
ఇరుకైన తల్లి గర్భ మైదానం..
శిశువుకు బహు విశాల గృహం
సువిశాల ప్రపంచాన మాత్రం..
ఇరుకైంది మానవ మనోమందిరం
అంతర్యాల్ని ఇరుకు చేసుకొని..
ఆస్తిపాస్తుల్ని విస్తరించుకుంటూ..
వయసు పెరిగిన ఉడిగిన కొద్దీ
కొద్దీ..
విస్తరిస్తున్నాయి మృగ భావనలు !

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# బిజినెస్

## కొండామంటే కొరివిలా మారిన గోల్డ్



యూఎస్ బాండ్ ఈల్డ్స్ మళ్లీ 4% పైకి చేరడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధరపై ప్రెజర్ పెరిగింది, అయినా ఇప్పటికీ తారస్థాయిలోనే ఉంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,053 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు:** హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 58,000 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,450 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 78,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు:** విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 58,000 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ47,450 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ78,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

## మొబైల్ కృత్రిమ మేధలో కొత్త యుగం

### గెలాక్సీ అన్‌పాక్డ్ 2024



విప్లవాత్మక మొబైల్ అనుభవం రాబోతోంది. మీరు జీవిస్తున్న, కనెక్ట్ అవుతున్న మరియు సృష్టించే విధానాన్ని సమూలంగా మార్చడానికి రూపొందించబడిన తాజా గెలాక్సీ ఆవిష్కరణలతో పూర్తి అవకాశాలతో కూడిన కొత్త శకాన్ని కనుగొనడానికి సిద్ధంగా ఉండండి. కొత్త గెలాక్సీ సిరీస్ ఇంకా అత్యంత తెలివైన మొబైల్ అనుభవం కోసం అధిక ప్రమాణాన్ని సెట్ చేస్తుంది. జనవరి 17న, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్లో అన్ప్యాక్డ్ని నిర్వహిస్తుంది. మేము తాజా ప్రీమియం గెలాక్సీ ఆవిష్కరణలను చేస్తున్నప్పుడు మాతో చేరండి, కృత్రిమ మేధ ఆధారితమైన సరికొత్త మొబైల్ అనుభవాన్ని ఇది అందిస్తుంది. ఈ కార్యక్రమం శాంగ్ .కామ్ శాంసంగ్ న్యూస్రూమ్ ఇండియా మరియు శాంసంగ్ యు ట్యూబ్ ఛానెల్లో రాత్రి 11.30 . నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

## ఒంగోలులో రామ్‌రాజ్ షోరూమ్ ప్రారంభం

గౌరవనీయుల కోసం అనే ముద్రతో విక్రయించబడుతున్న రాంరాజ్ కాటన్ దుస్తుల కంపెనీ అందం మరియు ఉల్లాసానికి సంపూర్ణ సమ్మేళనం. రామ్రాజ్ ప్యూరైన కాటన్తో కూడిన చొక్కాలు మరియు ధోతీలను ధరించడం నిజంగా కనులకు విందుగా ఉంటుంది. ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉండే రామ్రాజ్ పత్తి ఉత్పత్తులు సమాజానికి ఖ్యాతిని, హోదాను మరియు గౌరవాన్ని ఇవ్వగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ధోతీలు మరియు చొక్కాల కోసం భారతదేశం యొక్క అత్యంత విశ్వసనీయ అత్యంత ఆకర్షణీయమైన బ్రాండ్ జాబితాలో రామ్రాజ్ స్థానం ప్రత్యేకం.



దక్షిణాది రాష్ట్రంలో తెల్ల బట్టల విక్రయాల్లో ముందడుగు వేస్తూ. సంప్రదాయం, సంస్కృతిని కాపాడుకోవాలనే తపనతో ఉన్న ఈ సంస్థ అన్ని ముఖ్యమైన కేంద్రాల్లో షోరూమ్లను ప్రారంభించింది. శ్రీలంక, సింగపూర్, మలేషియా మరియు ఇతర దేశాలకు దాని ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. తాజాగా తన కొత్త షోరూమ్ని ఆంధ్రప్రదేశ్లోని ఒంగోలులో ప్రారంభించింది. ఈ షోరూమ్ను ఒంగోలు కార్పొరేషన్ మేయర్, శ్రీమతి గంగాడ సుజాత, ప్రారంభించారు. వార్డు నెం.19, కార్పొరేటర్ శ్రీమతి. పసుపులేటి విజయ లక్ష్మి, దీప్రప్రజ్వలన చేయగా జ్యోతి గ్రానైట్స్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిద్ద సుధీర్, ఫస్ట్ సేల్ స్వీకరించారు. అలాగే దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలు విమానాశ్రయాలలో షోరూమ్లు తెరవబడుతున్నాయి. వైట్ ఎక్స్క్లూజివ్ల కోసం ఎయిర్ కండిషన్ చేయబడిన రామ్రాజ్ కాటన్ స్పెషల్ షోరూమ్కు కస్టమర్ల నుండి గొప్ప మద్దతు లభిస్తుంది. రామ్రాజ్ కాటన్ యొక్క ధోతీ, షర్ట్ మరియు బనియన్లు షోరూమ్లలోనే కాకుండా ప్రముఖ టెక్స్టైల్ షోరూమ్లలో కూడా అందుబాటులో ఉన్నాయి

# ఎస్‌బీఐ నుంచి ఇలా రూ.10 లక్షల వరకు లోన్

## రోజుకు రూ. 500 తోనే ఈఎంఐ కట్టొచ్చు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది లోన్లు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. చాలా బ్యాంకులు లోన్లపై ఆఫర్లు కూడా అందిస్తున్నాయి. సిబిల్ స్కోరును బట్టి లోన్ వడ్డీ రేట్లలో కోత కూడా ఉంటుంది. అయితే పర్సనల్ లోన్లపై వడ్డీ రేట్లు ఎక్కువగానే ఉంటాయన్న విషయం తెలిసిందే. మరి ఎస్బీఐలో రూ. 10 లక్షల లోన్పై ఈఎంఐ ఎంత పడుతుంది. లోన్ ఎలా తీసుకోవాలి.. అర్హతలేంటి.. వంటి వివరాలు తెలుసుకుందాం. అత్యవసరంగా డబ్బులు కావాలంటే.. చాలా మంది మొదట స్నేహితుల దగ్గర అడుగుతుంటారు. అక్కడ దొరకకుంటే బంధువులు తర్వాత తెలిసిన వాళ్ల దగ్గర అప్పుగా తీసుకుంటుంటారు. లేకుంటే బ్యాంక్ లోన్ల కోసం మొగ్గు చూపుతుంటారు. ఇప్పట్లో ఈజీగా లోన్లు పొందొచ్చు. చాలా బ్యాంకులు ఈజీగానే లోన్లు ఆఫర్ చేస్తున్నాయి. పర్సనల్ లోన్లపై వడ్డీ రేట్లు వేర్వేరు బ్యాంకుల్లో వేర్వేరుగా ఉంటాయి. ఇప్పుడు అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ( ఎస్బీఐ ) ఈజీగా పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. రూ. 20 లక్షల వరకు రుణం పొందే వెసులుబాటు ఉంది. మీరు ఎంచుకునే లోన్ ప్రొడక్ట్ను బట్టి అమౌంట్ మారుతుంది. ఎస్బీఐ పలు రకాల లోన్లు ఆఫర్ చేస్తోంది. ఎస్బీఐ ఎక్స్ప్రెస్ క్రెడిట్, ఎస్బీఐ ఎక్స్ప్రెస్ ఫ్లెక్సి, ఎస్బీఐ ప్రి- అప్రూవ్డ్ లోన్, ఎస్బీఐ క్విక్ పర్సనల్ లోన్, ఎస్బీఐ ఎక్స్ప్రెస్ ఎలైట్ ఇలా చాలా రకాల పర్సనల్ లోన్లు అందిస్తోంది.

మీ అర్హతకు తగిన లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. లోన్ కోసం అప్లై చేసే వారికి నెలకు కనీసం రూ. 15 వేల జీతం ఉండాలి. 21 ఏళ్ల వయసు నిండాలి. గరిష్ఠంగా 58 ఏళ్ల వరకు అర్హత ఉంటుంది. కనీసం ఏడాది సర్వీస్ కలిగి ఉండాలి. కనీసం రూ. 25 వేల నుంచి లోన్ పొందొచ్చు. మీ అర్హత ఆధారంగా వచ్చే లోన్ అమౌంట్ మారుతుంటుంది. ఎస్బీఐ పర్సనల్ లోన్లపై వడ్డీ రేటు 11.3 శాతం నుంచి మొదలవుతోంది. సిబిల్ స్కోరు ఆధారంగా వడ్డీ రేట్లలో మార్పు ఉంటుంది. అందుకే లోన్ తీసుకోవాలని భావించే వారు ఈ విషయం గుర్తుంచుకోవాలి. ఇంకా ఎస్బీఐ మరో బంపరాఫర్ అందిస్తుంది. పండగ వేళ ధమాకా డీల్ తీసుకొచ్చింది. బ్యాంక్ నుంచి వ్యక్తిగత రుణం తీసుకునే వారు ప్రాసెసింగ్ ఫీజు మాఫీ కూడా పొందొచ్చు. ఇది పరిమిత కాల ఆఫర్. 2024 జనవరి




31 వరకు ఉంది. మీరుఎస్బీఐ నుంచి రూ. 10 లక్షల వరకు రుణం తీసుకోవాలనుకుంటే గనుక మీకు నెలవారీగా ఈఎంఐ రూ. 17 వేల వరకు పడుతుంది. ఇది ఏడేళ్ల టెన్యూర్కు వర్తిస్తుంది. రోజుకు దాదాపు రూ. 560 పొదుపు చేయాల్సి ఉంటుంది. టెన్యూర్ ఎక్కువగా ఉంటే ఈఎంఐ తగ్గుతుంది.



## ఫార్మా కంపెనీలకు కొత్త ప్రమాణాలు

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 6: భారత్లో ఉత్పత్తయిన ఔషధాల్ని వినియోగించిన కొన్ని దేశాల్లో మరణాలు సంభవించిన నేపథ్యంలో ఫార్మాస్యూటికల్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం కొత్త తయారీ ప్రమాణాల్ని నిర్దేశించింది. ఉజ్జబెకిస్థాన్, గాంబియా, కెమరూన్ దేశాల్లో 141 మంది పిల్లలు మృత్యువాత పడటానికి భారత్లో తయారైన దగ్గుమందులే కారణమంటూ డబ్ల్యూహెచ్వో, ఇతర ఆరోగ్య నియంత్రణా సంస్థలు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది నుంచి కొత్త ప్రమాణాలను పాటించాల్సిందేనని ఆదేశిస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. ఫార్మా ఉత్పత్తుల తయారీకి వాడుతున్న ముడిపదార్థాలను ఏ మాత్రం పరీక్షించడం లేదని తాము 2022 డిసెంబర్ నుంచి 162 ఔషధ ప్లాంట్లలో జరిపిన తనిఖీల్లో తేలినట్టు మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో ఉన్న దాదాపు 8,500 చిన్న ఔషధ కంపెనీల్లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్వో) నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తున్నవి అతికొద్దిగానే ఉన్నాయని వెల్లడించింది. కొత్త ప్రమాణాల్ని పెద్ద సంస్థలు ఆరు నెలల్లోగా, చిన్న కంపెనీలు 12 నెలల్లోగా పాటించాలని ఆదేశించింది.

**వివరాలు..**

ఫార్మా ఉత్పత్తుల నాణ్యతకు పూర్తి బాధ్యత తయారీదారే తీసుకోవాలి. వినియోగానికి ఫిట్గా ఉన్నాయని, లైసెన్సు నిబంధనల్ని అనుసరించి తయారైనట్టు హామీ ఇవ్వాలి. ముడిపదార్థాలపై చేసే పరీక్షల్లో సంతృప్తికరమైన ఫలితాలు వచ్చిన తర్వాతే తుది ఫార్మా ఉత్పత్తిని మార్కెట్లోకి తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. అలాగే పదేపదే టెస్టింగ్ చేయడానికి, బ్యాచ్ వెరిఫికేషన్కు..తయారీ మధ్యలో తీసే శాంపుల్స్, తుది ఉత్పత్తుల శాంపుల్స్ను తగినన్ని అందుబాటులో ఉంచాలన్నది.

## ఇండియాలో మళ్లీ ఫోర్డ్ కార్ల తయారీ!

న్యూఢిల్లీ : ఇండియాలో తమ సేల్స్ను తిరిగి మొదలు పెట్టాలని యూఎస్ కార్ల కంపెనీ ఫోర్డ్ చూస్తోంది. ఎండీవర్ మోడల్ సేల్స్ స్టార్ట్ చేసే ప్లాన్లో ఉందని సంబంధిత వ్యక్తులు పేర్కొన్నారు. వీటిని డైరెక్టా దిగుమతి చేసుకోవడం ద్వారా, చెన్నై ప్లాంట్లో అసెంబ్లింగ్ చేపట్టడం ద్వారా అమ్మే ఆలోచనలో ఉంది. లోకల్ ప్రొడక్షన్ను 2025 నుంచి పెంచనుందని సంబంధిత వ్యక్తులు పేర్కొన్నారు.

## అత్యాధునిక అహ్మదాబాద్ ఫ్యాక్టరీని ప్రారంభించిన వెర్సుని ఇండియా

కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వెర్సుని ఇండియా (గతంలో ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ అని వ్యవహరించేవారు), నేడు అహ్మదాబాద్లో తన కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా భారత దేశాభివృద్ధికి తన నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. గ్లోబల్ సీఈఓ హెంక్ ఎస్. డి జోంగ్, ఇండియా సీఈఓ గుల్బహర్ తౌరానీల సమక్షంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక మౌలిక సదుపాయాలను వృద్ధికి, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు పెట్టుబడితో పాటు, రాబోయే మూడేళ్లలో స్థానికంగా 1000 కన్నా ఎక్కువ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తామని వెర్సుని అంచనా వేస్తోంది. ఇంజనీరింగ్, తయారీ, లాజిస్టిక్స్, నాణ్యత నియంత్రణ, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలలో సహా వివిధ రంగాలలో ఈ ఉద్యోగాలతో విస్తరించి ఉంటాయి. స్థానిక ఆర్థిక శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడుతూ, అర్థవంతమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించి, భారతదేశంలో వెర్సుని విజయానికి దోహదపడే వ్యక్తులను మరింత శక్తివంతం చేయనున్నారు. నూతన కేంద్రం ఏర్పాటు గురించి వెర్సుని సీఈఓ హెంక్ డి జోంగ్ మాట్లాడుతూ, మా అహ్మదాబాద్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం వ్యూహాత్మక వృద్ధి మార్కెట్గా భారతదేశానికి వెర్సుని అంకితభావాన్ని ఉదహరిస్తుంది. ఎందుకంటే మేము ఇళ్లలో మార్పును తీసుకువచ్చే మా ఉద్దేశ్యాన్ని ముందుకు నడిపించే అసాధారణమైన ఉత్పత్తులు, సేవలను అందించడాన్ని కొనసాగిస్తున్నాము.



## ఈవీ రంగంలో పెట్టుబడుల ఆహ్వానం!

పెట్రోల్, డీజిల్ వెహికల్స్ స్థానంలో విద్యుత్తు వాహనా (ఈవీ)లను ప్రవేశపెట్టడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. ఈ పోటీని ఎదుర్కొనేందుకు భారత్ కొత్త వ్యూహాన్ని చేపట్టనుంది. ఇందులో భాగంగా ఈవీ పరిశ్రమ బలోపేతానికి పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తున్న జర్మనీ, దక్షిణ కొరియాల వంటి దేశాల నుంచి పెట్టుబడిదారులను ఆకర్షించాలనే యోచనలో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి.

ఇప్పటికే దేశంలో టెస్లా ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇవి కొలిక్కి వచ్చినా.. విద్యుత్తు వాహనాల వైపు మళ్లడంలో ఎలక్ట్రిక్ కార్లు కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయి. వాహన్ డ్యాష్బోర్డ్ ప్రకారం 2023లో దేశంలో 72,930 ఎలక్ట్రిక్ కార్లు కొత్తగా నమోదయ్యాయి. 2022తో పోలిస్తే ఈ సంఖ్య డబుల్. అయితే ఈ-మొబిలిటీ విషయంలో దక్షిణాసియా దేశాలు ఎక్కువగా టూ వీలర్స్, ఈ-రిక్షాలు, ఇతర త్రీ వీలర్స్పైనే దృష్టి సారించాయి. నిరుడు మొత్తం ఈవీ అమ్మకాల్లో 56% టూ వీలర్లు ఉండగా.. 38% త్రీవీలర్లు ఉన్నాయి. ఇక ఈవీ మార్కెట్ వాటా నిరుడు 6.3 శాతానికి చేరింది. కొవిడ్ నాటితో పోలిస్తే ఆరు రెట్ల పెరుగుదల నమోదైంది. మూడేళ్ల క్రితం ఈ వాటా ఒక శాతం కన్నా తక్కువే ఉంది.

2023లో ఈవీ రంగం అంత ఆశాజనకంగా ఉండటానికి ప్రధాన కారణం ప్రభుత్వ సబ్సిడీ. ఫేమ్-2 స్కీం కింద కేంద్ర ప్రభుత్వం 600 మిలియన్ డాలర్ల సబ్సిడీని అందజేసింది. 2030 నాటికి ఈవీ మార్కెట్ వాటాను 30 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఈవీ రంగంలో చైనా మహా దూకుడు ప్రదర్శిస్తోంది. 2022లో అమ్ముడైన కార్లలో 22 శాతం విద్యుత్తు వాహనాలే. హైబ్రిడ్ కార్లను కూడా కలుపుకుంటే ఇది 30% వరకు ఉంటుంది. ఇక యూరప్లో కొత్తగా నమోదైన వాహనాల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్ వాటా 23 శాతం. ఇందులో బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ వాటాయే 14% వరకు ఉంటుంది. వాహన విక్రయాల్లో ఈవీల వాటా 2018లో 0.5 శాతం మాత్రమే. తర్వాత రెండు సంవత్సరాల్లో ఇది 0.7 శాతానికి పెరిగింది. 2021లో ఈవీల షేర్ 1.83%, 2022లో 4.8 శాతానికి చేరింది. నిరుడు ఈవీల వాటా ఏకంగా 6.3 శాతానికి పెరిగింది.

# బిఆర్ఎస్ సిట్టింగ్‌లకు ఫిట్టింగేనా?

- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత సైలెంట్
- ఇప్పుడిప్పుడే సౌండ్ పెంచుతున్న నేతలు
- రానున్న పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్
- మాజీ మంత్రి కేటీఆర్ ఇన్డైరెక్ట్ సిగ్నల్స్..!

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందిన విషయం తెలిసిందే. ఓటమి తరువాత సైలెంట్ అయిన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు.. ఇప్పుడిప్పుడే సౌండ్ పెంచుతున్నారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీ ఆ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. తుంటిగాయం కారణంగా గులాబీ దళపతి కేసీఆర్ ఇంట్లోనే రెస్ట్ తీసుకుంటుండగా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు అన్నీ తామై పార్టీని నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ సీట్ల కేటాయింపు అంశంపై కేటీఆర్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం చేయబోమంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పొలిటికల్గా, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఐదారుగురు మినహా మిగతా సిట్టింగ్స్ అందరికీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు గులాబీ బాస్ కేసీఆర్. అందరూ గెలుస్తారనే ధీమాతో ఎన్నికల కథనరంగంలోకి దూకారు. కానీ, ఫలితాలు రివర్స్ అయ్యాయి. అధికారం కోల్పోయారు. ఇప్పుడు మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆ ఎన్నికలపై దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో ఆదివారం తెలంగాణ భవన్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కీలక కామెంట్స్ చేశారు కేటీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చి ఉంటే గెలిచి ఉండేవాళ్లమనే అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ తప్పు చేయబోమని స్పష్టం చేశారు కేటీఆర్.



అంటే దీని ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్లకు ఫిట్టింగ్ పెట్టినట్లేనని పొలిటికల్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చకపోవడం వల్లే బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని చాలా మంది ఇప్పటికే విశ్లేషించారు. ఇదే కారణాన్ని ఇప్పుడు కేటీఆర్ ప్రస్తావించడం.. మార్పు అనివార్యం అని చెప్పకనే చెప్పడం హాట్ టాపిక్గా మారింది. ఈ కామెంట్స్ ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలకు మళ్లీ టికెట్ కేటాయించే అవకాశం ఉండకపోవచ్చని స్పష్టమవుతోంది.

తెలంగాణ శాసనసభ ఎన్నిక్లలో ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్టీ బతికిబట్టకట్టాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో తన బలం నిరూపించుకోవాల్సి ఉంటుంది. అంటే ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించాలి. లేదంటే.. పార్టీ మనుగడే కష్టమయ్యే పరిస్థితి ఉంటుంది. ఇప్పటికే చాలా మంది నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రేపో మాపో ఆ పార్టీలోకి జంప్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ పరిస్థితులన్నింటీని విశ్లేషించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభ్యర్థుల మార్పు అంశంపై కామెంట్స్ చేసినట్లు స్పష్టమవుతోంది.

### నెల రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం

# ప్రజలకు మరింత చేరువైంది

- పారదర్శకతతో పరిపాలన కొనసాగుతోంది
- ప్రజా పరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం
- ఇందిరమ్మ రాజ్యంగా పరిపాలన కొనసాగిస్తాం
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల పాలనపై నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్కుమార్రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమర్థవంతమైన పాలనకు ప్రభుత్వ నిబద్ధత ఇది నిదర్శనమని అన్నారు. నెల రోజుల పాలన పై ఆదివారం నాడు ఆయన ఒక ప్రకటన చేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యాం అని ప్రజలతో బలమైన అనుబంధాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఉద్ఘాటించారు. పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రులు, అధికారులు నిరంతరం అందుబాటులో ఉన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల్లో జవాబుదారీతనం, పారదర్శకతపై ప్రభుత్వ దృష్టిని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. సానుకూల మార్పును తీసుకురావడానికి తీసుకున్న స్పష్టమైన చర్యలను హైలైట్ చేస్తూ, ప్రజా పాలన ఎలా ఉండాలో ఒక నెలలోనే మేము ప్రదర్శించాము అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కొత్త స్వాతంత్ర్య భావాన్ని గ్రహిస్తున్నారని, నియంతృత్వ పాలన ముగియడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. పౌరుల అంచనాలకు అనుగుణంగా పాలన అందించాలనే ప్రభుత్వ నిబద్ధతను ఆయన స్పష్టం చేశారు.

గత నెల రోజులుగా నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల పనితీరును అంచనా వేసేందుకు పలు సమీక్షా సమావేశాలు నిర్వహించామని ఉత్తమ్కుమార్రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ నష్టం తదితర అంశాలపై



సమీక్షించాం, కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నతాధికారులతో పాటు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థలకు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చాం. ఈ విషయాన్ని ప్రజలకు, మీడియాకు తెలియజేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణకు సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరామని ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర జలవనరుల శాఖను కలిసి విజ్ఞప్తి చేసేందుకు నేను, ముఖ్యమంత్రి రేవంతడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లాం. రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాం అని వివరించారు. గత బిఆర్ఎస్ పాలనా లోపం వల్ల పౌర సరఫరాల శాఖ రూ.58 వేల కోట్లకు పైగా అప్పులు చేసిందని ఆయన తెలియజేశారు.

ఇంకా, గత బిఆర్ఎస్ పాలన ద్వారా పేదలకు సరఫరా చేయబడిన బియ్యం కిలో రూ.39 వెచ్చిస్తున్నప్పటికీ 70 శాతానికి పైగా బియ్యం నేరుగా వినియోగించడం లేదని, కిలో రూ.5కే ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని, ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖలో పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన పాలన కొనసాగిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 జనవరి 2024



## హోమ్ మంత్రి వనిత ప్రారంభించిన క్రికెట్ అకాడమీ



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఫ్రెండ్స్ క్రికెట్ అకాడమీ బెస్ట్ కోచింగ్ ఇవ్వడమే కాకుండా క్రికెట్పై పూర్తి అవగాహన పెంచి జాతీయస్థాయిలో పోటీపడే మంచి ఆటగాళ్లను తయారు చేయాలని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆకాంక్షించారు. ఆదివారం కొవ్వూరు టౌన్ లోని అభ్యాస స్కూల్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ క్రికెట్ (నెట్స్) అకాడమీ ప్రారంభోత్సవానికి హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి బ్యాట్ పట్టుకుని కాసేపు క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం క్రీడాకారులను, విద్యార్థులతో ముచ్చటించారు. అండర్-19 లో దొమ్మేరుకు చెందిన ఇమ్రాన్ ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ స్థాయి ఎంపికవ్వడం పట్ల కోచ్, అకాడమీ ఫౌండర్ దేగల సత్యమూర్తిని హోంమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసి వారికి బంగారు భవిష్యత్ అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కొవ్వూరులో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం, వారిని రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో ఇద్దరు చొప్పున మొత్తం ఆరుగురు అబ్బాయిలు, అండర్ -17 విభాగంలో ఇ ద్దరు అమ్మాయిలు కొచ్ సత్యమూర్తి తర్ఫీదులో ఎంపికకావడం కొవ్వూరుకి గర్వకారణమన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మౌనం వీడాలి

**● ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 2 రద్దు చేయాలి ● అంగన్‌వాడీల నిరాహార దీక్షలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ● రాష్ట్ర వ్యాప్తంగా 27వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పనికి తగ్గ వేతనం ఇవ్వాలని గత 27 రోజులుగా డిమాండ్ చేస్తున్న తమపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అన్యాయమని దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఎస్మా జిఓ కాపీలను ఆదివారం తగులబెట్టారు. సమ్మెలో భాగంగా విజయవాడలో కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్షకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిఐటియు, వామపక్ష పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో మోకాలు పైన నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే అంగన్వాడి వర్కర్స్‌మినీ వర్కర్స్ హెల్పర్స్ వేతనాలు పెంచాలని, గ్రాట్యూటి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మౌనం వీడాలి కోరారు. ఐసిడిఎస్ పటిష్ట పర్చాలని నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 27 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చీడికాడ మండలంలో మోకాలు వేసి నీరసం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 2 రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ప్రాజెక్ట నాయకులు ఎం జానకి, రామలక్ష్మి, రాజులమ్మ, లక్ష్మి, అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో బారీ ర్యాలీ, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం. రైల్వేస్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక తహసీల్దారు కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని సంబంధిత యూనియన్ నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిటియు రాష్ట్ర నాయకులు టివి రమణ, అంబళ్ల గౌరినాయుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, మాలతి , నాగమణి , అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తిరుపతిలో అంగన్వాడీలు జీవో నెంబర్ 2 కాపీలను దగ్ధం చేస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందరవు మురళి, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ రాష్ట్ర అధ్యక్షులు పి అంజయ్య, ఏఐటీయూసీ నాయకులు హాజరయ్యారు.

కడప జిల్లా లో అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వము ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జీవో నెంబర్ రెండు తీసుకురావడాన్ని నిరసిస్తూ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట జీవో ప్రతులను నాయకులు దగ్ధం చేశారు.

# వైద్యులకు ఎనలేని గుర్తింపు

**● రాష్ట్ర చరిత్రలో గతమెరుగని విధంగా పోస్టుల భర్తీ ● వైద్యులకు ఏడో వేతన సవరణను అమలు చేసిన ముఖ్యమంత్రి భారీగా నియామకాల ద్వారా వైద్యులకు పని ఒత్తడి తగ్గించాం ● నాడు- నేడుతో వైద్య కళాశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ● గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆత్మీయ సమావేశం**




గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పరిపాలనలో వైద్యులకు ఎన్నలేని గుర్తింపు, గౌరవం దక్కాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్యులకు పదోన్నతులు ఇచ్చిన ఘనత జగనన్నదే అని చెప్పారు. వైద్యుల వేతనాలను కూడా గణనీయంగా పెంచిన ప్రభుత్వం తమదేని తెలిపారు. కరోనా సమయంలో రోగుల ప్రాణాలు కాపాడే విషయంలో వైద్యులు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశధారని, ఆ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా వైద్యుల త్యాగాలను ఎవరూ మర్చిపోరని పేర్కొన్నారు. వైద్యుల త్యాగానికి, కష్టానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో వైద్య వృాఎత్తికి, వైద్యులకు గౌరవం పెరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో వైద్యులకు తొలిసారి అత్యంత ప్రాధాన్యత దక్కిందని గుర్తుచేశారు. వైద్యులకు తొలిసారి యూజీసీ పే స్కేల్ అమలు చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్సార్ కీర్తి గడించారని తెలిపారు. ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ప్రాక్టీసుకు అనుమతులు ఇవ్వడం, వైద్యుల ఆత్మరక్షణ కోసం చట్టాలు తీసుకురావడం, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు ఆస్పత్రులకు సైతం అమలయ్యేలా చూడటం, ఇలా ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేపట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల వల్ల వైద్యుల ఆత్మ గౌరవం పెరిగిందని పేర్కొన్నారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్ మోహన్రెడ్డి అంతకుమించి వైద్యుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్నారని వెల్లడించారు. దేశానికే ఏపీ ఆదర్శం : వైద్యులకు ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న ఏడో వేతన స్కేల్ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. 13 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న అడిషనల్ డీఎంఈ ప్రమోషన్లు ఇచ్చామని తెలిపారు. ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీ లేకుండా జీరో వేకెన్సీ విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేస్తున్నామని తెలిపారు. సుమారు 53 వేల పోస్టులు భర్తీ చేసి జగనన్న రికార్డు సృాఎష్టించారని వెల్లడించారు. వైద్యుల నియామకాల్లో దేశానికే ఏపీ ఆదర్శంగా ఉందని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు ఏపీకి వచ్చి వైద్యుల నియమాకాలపై పరిశీలన చేస్తున్నారని వివరించారు. రోగులు, ప్రజల అవసరాలను బట్టి కొత్తగా నెఫ్రాలజీ వార్డులు ఏర్పాటుచేసినట్లు వివరించారు. ట్రైబల్ ప్రాంతాల్లో నియామకాలు చేపట్టి అక్కడి ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్యసేవలు పొందేలా చేశామన్నారు. నాడు నేడు తో అభివృాఎద్ధి : నాడు నేడు కార్యక్రమంతో రాష్ట్రంలో కొత్తగా 17 వైద్య కళాశాలలను రూ. 8,500కోట్లతో నిర్మిస్తున్నామని చెప్పారు. వాటిల్లో ఐదు కళాశాలలకు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. గతంలో ఉన్న 11 మెడికల్ కాలేజీలను రూ. 3,820 కోట్లు ఖర్చుపెట్టి అభివృాఎద్ధి చేశామని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి టీచింగ్ ఆస్పత్రి వరకు రూ. 17,000 కోట్లతో అభివృాఎద్ధి చేస్తూ వెళుతున్నామని పేర్కొన్నారు.

### చింతలపూడి ఎత్తిపోతల పథకంతో

# ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతం సస్యశ్యామలం

**తిరువూరులో జరిగిన రా.. కదలిరా.. సభలో చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించిన రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు కాబడిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఉమ్మడి కృాఎష్ణాజిల్లా మెట్ట ప్రాంతం సత్యశ్యామలం అవుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృాఎష్ణారావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జరిగిన రా.. కదలిరా.. సభావేదిక మీద చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రాబోయే తెలుగు దేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో త్వరగా పూర్తి చేసి ఉమ్మడి కృాఎష్ణాజిల్లా మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలి అని సాగునీటి వినియోగదారుల సంఘల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృాఎష్ణారావు నేతృాఎత్వంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది వుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు బొర్రా అశోక్ కుమార్ (మైలవరం),దొండపాటి భాస్కరరావు (నందిగామ),జంగా చెంచు రెడ్డి (తిరువూరు) తదితరులు చంద్రబాబుకు పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇదే విషయమై తిరువూరు నుంచి ఆళ్ళ వెంకట గోపాలకృాఎష్ణ రావు మాట్లాడుతూ 2017 లోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో రాష్ట్రం విడిపోయిన తరువాత నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడవ జోన్ కు సాగర్ జలాలు పూర్తిగా అందకపోవటంతో దానికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కృాఎష్ణాజిల్లా మెట్ట ప్రాంతానికి తీసుకురావడానికి రూ. 4,909 కోట్లు మంజూరు చేయటమే కాకుండా 2019 నాటికి రూ. 3,450 కోట్లు ఖర్చు చేసి సుమారు 70 శాతం పూర్తి చేయటం జరిగిందని, వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కక్షపూరితముగా వ్యవహరించి నాబార్డ్ నిధులు తెస్తాము అని ఉత్తుత్తి కబుర్లు చెబుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో తూతూ మంత్రంగా కేవలం రూ. 650 కోట్లు మాత్రమే ప్రాజెక్ట్ కు ఖర్చు చేసి సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ నిలిచిపోయి ఉమ్మడి కృాఎష్ణాజిల్లా కి లబ్ధి చేకూర్చే ఈ పథకం పూర్తి చేయకపోవడంతో రైతులు లక్షల కోట్లలో పంటలను ఇప్పటికే నష్టపోయారని, ఉమ్మడి కృాఎష్ణా జిల్లాలోని తిరువూరు,మైలవరం, నూజివీడు, గన్నవరం,నందిగామ ఈ ఐదు నియోజకవర్గాలలో 18 మండలాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని మూడవ జోన్ లో ఉన్న 2.36 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అంది ఆయకట్టు స్థిరీకరించబడుతుందని, ఈ చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వేంపాడు మేజర్ మీద పిట్టల వారి గూడెం, కోటపాడు, నర్సాపురం దగ్గర గ్రావిటీ మీద సాగునీరు అందని ప్రాంతాలకు 50 వేల ఎకరాలు సాగయ్యే విధముగా రూ. 690 కోట్ల అంచనాలతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయటం జరిగిందని,జగన్ రెడ్డి నిర్లక్ష్యం వలన ఈ పథకం కూడా మూలన పడిందని తదితర విషయాలు చంద్రబాబు దృాఎష్టికి తీసుకువెళ్లి 2024లో ఏర్పడబోయే తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో దీనికి ప్రాధాన్యత ఇచ్చి 2024 రబీ నాటికి గోదావరి జలాలు ఈ పథకానికి అందించాలని చంద్రబాబును కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై చంద్రబాబు సభా ముఖముగా ఈ పథకం పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం చాలా ఆనందదాయకం గా ఉందని ఆళ్ళ తెలిపారు. 2024 ఎన్నికల్లో ఉమ్మడి కృాఎష్ణాజిల్లా మెట్ట ప్రాంతంలో ఉన్న రైతులంతా రాజకీయ పార్టీలకు అతీతంగా చంద్రబాబుకు మద్దతు తెలిపి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి కావడానికి తమ వంతు సహకారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనలో ఏపీ విచ్ఛిన్నం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : దుర్మార్గపు పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విచ్ఛిన్నమైందని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం అభిమానులందరిపైనా ఉందని ఆ పార్టీ సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ పిలువునిచ్చారు. మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ బెంగళూరు టీడీపీ ఫోరం కార్యాలయానికి వచ్చారు. సత్తెనపల్లితోపాటు అనుబంధ నియోజకవర్గాలకు చెంది బెంగళూరులో నివసిస్తున్నవారు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఐటీ, కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ తెలుగుదేశం ఫోరం పేరిట పదేళ్లపాటు మీరు అందిస్తున్న సేవలకు ఆనందం కలుగుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్కు పూర్వవైభవం తీసుకురావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రాత్మక అవసరమని పిలువునిచ్చారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనమే తీసుకుందామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో యువత సొంతూళ్లకు వెళ్లి ఓట్లు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు కనకమేడల వీర, శ్రీకాంత్ సోంపల్లి, లెనిన్ చౌదరి, విష్ణు నల్లూరి, రమేశ్ బొల్లినేని, శివ చినుమోలు, కేశవ్ కోకా, వెంకటరత్నం, విజయ్ రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి సమగ్రాభివృద్ధి నినాదంతో ఆకర్షితులవుతున్న నేతలు

**● లోకేష్ పిలుపుతో భారీగా తరలివస్తున్న వివిధ పార్టీల నాయకులు**

**● యువనేత సమక్షంలో 160 కుటుంబాలకు పైగా టిడిపిలో చేరిక**



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరి సమగ్రాభివృాఎద్ధి కోసం ప్రతిఒక్కరూ కలసిరావాలన్న యువనేత నారా లోకేష్ పిలువునకు నియోజకవర్గంలో భారీగా స్పందన లభిస్తోంది. లోకేష్ నినాదానికి ఆకర్షితులైన పలువురు తటస్థులు, వైసిపితోపాటు వివిధపార్టీల నేతలు, వివిధ రంగాల ప్రముఖులు యువనేత సమక్షంలో టిడిపిలో చేరుతున్నారు. ఆదివారం సాయంత్రంలో ఉండవల్లిలోని నివాసంలో పలువురు ప్రముఖులు టిడిపి తీర్థం వుచ్చుకున్నారు. వారందరికీ లోకేష్ పసువుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిజెపి వీవర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు, మంగళగిరి లక్ష్మీనరసింహ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జగ్గారపు రామ్మోహన్ రావు (రాము), ఆయన కుమారుడు జగ్గారవు రామ్ లక్ష్మణ్ వివేక్ తో పాటు మంగళగిరి పట్టణానికి చెందిన 100 కుటుంబాలు మరియు తాడేపల్లి పట్టణం 14వ వార్డుకు చెందిన పెద్దింటి బాబురావు, బొల్లెద్దుల మరియన్న, నందిగం సదాశివ రావు తో పాటు వైకాపా కు చెందిన 60 కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దే ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని తెలిపారు. మరో 3నెలల్లో చంద్రబాబునాయుడు నేతృాఎత్వంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి సమగ్రాభివృాఎద్ధికి తమవద్ద ఉన్న ప్రణాళికలను అమలుచేస్తానని చెప్పారు. వివిధ రాజకీయపార్టీల నాయకులతోపాటు తటస్థులు, వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు తనపై నమ్మకంతో పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాలకు

## పార్లమెంట్ కో-ఆర్డినేటర్ల నియామకం

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యా ప్తంగా పలు రాష్ట్రాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్లను ఏఐసీసీ నియమిం చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 25 స్థానాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ల ను నియమించగా, అటు తెలంగా ణలో 17 స్థానాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్లను నియమించినట్లు ఏఐసీసీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో కో-ఆర్డినేటర్లుగా రాష్ట్ర మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించినట్లు ఏఐసీసీ పేర్కొంది. ఏపీలో 25 స్థానాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్లను నియమించినట్లు ఏఐసీసీ తెలిపింది. 17 స్థానాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ల వివరాలు : 1. ఆదిలాబాద్ (ఎస్టీ ) - డి. అనసూయ (సీతక్క), 2. పెద్దపల్లి (ఎస్సీ) - డి. శ్రీధర్ బాబు, 3. కరీంనగర్ - -పొన్నం ప్రభాకర్, 4. నిజామాబాద్ - టి.జీవన్ రెడ్డి, 5. జహీరాబాద్ - పి.సుదర్శన్ రెడ్డి, 6. మెదక్ - దామోదర రాజనరసింహ, 7. మల్కాజిగిరి - తుమ్మల నాగేశ్వరరావు, 8. సికింద్రాబాద్ - భట్టి విక్రమార్క మల్లు, 9. హైదరాబాద్ - భట్టి విక్రమార్క మల్లు, 10. చేవెళ్ల - ఎ. రేవంత్ రెడ్డి, 11. మహబూబ్ నగర్ - ఎ. రేవంత్ రెడ్డి, 12. నాగర్ కర్నూల్ (ఎస్సీ) - జూపల్లి కృాఎష్ణారావు, 13. నల్గొండ - ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, 14. భువనగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, 15. వరంగల్ (ఎస్సీ) - కొండా సురేఖ, 16. మహబూ బాబాద్ (ఎస్టీ) - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, 17. ఖమ్మం - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. 25 స్థానాలకు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ల వివరాలు : 1. అరకు - (ఎస్టీ) జగతా శ్రీనివాస్, 2. శ్రీకాకుళం - మీసాల సుబ్బన్న, 3. విజయనగరం - బొద్దేపల్లి సత్యవతి, 4. విశాఖపట్నం - కొత్తూరి శ్రీనివాస్, 5. అనకాపల్లి - సనపాల అన్నాజీరావు, 6. కాకినాడ - కే.బీ.ఆర్. నాయుడు, 7. అమలాపురం - (ఎస్సీ) ఎం. వెంకట శివ ప్రసాద్, 8. రాజమండ్ర - ముషిని రామకృాఎష్ణ, 9. నరసాపురం - జెట్టి గురునాధరావు, 10. ఏలూరు - కనుమూరి బాపి రాజు, 11. మచిలీపట్నం - కొరివి వినయ్ కుమార్, 12. విజయవాడ - డి.మురళీ మోహన్ రావు, 13. గుంటూరు - గంగిశెట్టి ఉమాశంకర్, 14. నరసరావుపేట - వి.గురునాథం, 15. బాపట్ల - (ఎస్సీ) శ్రీపతి ప్రకాశం, 16. ఒంగోలు - యు.వెంకటరావు యాదవ్, 17. నంద్యాల - బండి జకారియా, 18. కర్నూలు - పి.ఎం. కమలమ్మ, 19. అనంతపురం - ఎన్ శ్రీహరి ప్రసాద్, 20. హిందూపూర్ - షేక్ సత్తార్, 21. కడప - ఎం. సుధాకర్ బాబు, 22. నెల్లూరు - ఎం.రాజేశ్వరరావు, 23. తిరుపతి (ఎస్సీ) - షేక్ నాజర్ అహమ్మద్, 24. రాజంపేట - డా. ఎన్. తులసి రెడ్డి, 25. చిత్తూరు - (ఎస్సీ) డి. రాంభూపాల్ రెడ్డి.

## బిసి 'ఏ' లో చేర్చే వరకు ఉద్యమిస్తాం


**తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాజంలో అన్ని రంగాలలో వెనుకబాటుకు లోనైనా 'సగర' కులాన్ని బీసీ 'ఏ' లో చేర్చే వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగర జాతి ఉద్యమిస్తుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మణికొండ సగర సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సంఘం నుతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘం అధ్యక్షులు దేవేందర్ సగర ఆధ్యక్షతన నిర్వహించిన సభలో శేఖర్ సగర మాట్లాడుతూ సామాజిక చైతన్యం లోపించి ఆర్థికంగా, రాజకీయంగా సగరులు రాణించలేకపోయారని అన్నారు. భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు లోనైనా సగర కులాన్ని బీసీ 'ఏ' లో చేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. బిసి 'డి' లో ఉండటంతో రిజర్వేషన్లు లేక సగరులు విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ సమాజ నిర్మాణమే లక్ష్యమని ప్రగల్బాలు పలికే నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు సామాజిక కోణంలో సగర జాతికి అన్యాయమే చేస్తున్నారని ఆరోపించారు. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాలలో సగరులు బీసీ 'డి' లో ఉండడం సబబు కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సగరులను బీసీ 'డి' నుంచి 'ఏ' లోకి మార్చే వరకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సగర జాతి మరింతగా చైతన్యవంతమై ముందుకు రావాలని పిలువునిచ్చారు. మణికొండ సగర సంఘం అధ్యక్షులు దేవేందర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగారు నరసింహ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సంఘం గౌరవాధ్యక్షులు మహాదేవ సగర, వెంకటేశ్వర్లు సగర, సలహాదారులు అశోక్ సగర, వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి బాలకృాఎష్ణ సగర, సంయుక్త కార్యదర్శి వెంకటేష్ సగర, కోశాధికారి గోపిసగర, మహిళా సంఘం అధ్యక్షురాలు రోజ సగర, ప్రధాన కార్యదర్శి సునిత సగర, ఫిలింనగర్ సగర సంగం అధ్యక్షులు ఈశ్వర్ సగర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా దోచేశారు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో అధికారపార్టీ నేతలు రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా దోచేశారని, కబ్జాలు, దందాలతో గడ్డంగ్యాంగ్ వందల కోట్ల రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. క్యాసినో, జూద శిబిరాల నిర్వహణలో రాటుదేలిన మాజీ బూతుల మంత్రి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబును, ఆయన కుటుంబంపై అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారు. చేసిన పాపాలకు సన్న బియ్యం సన్నాసి రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని దేవినేని ఉమ హెచ్చరించారు.

## వైసీపీ పాలనలో బీసీలపై పెరిగిన దాడులు

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర**

నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : నెల్లూరులో టీడీపీ కార్యాలయం వద్ద జయహో బీసీ వాహనాలను మాజీ మంత్రి నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ప్రారంభించారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు, హత్యలు, భూ ఆక్రమణలు పెట్రేగిపోయాయని బీద రవిచంద్ర విమర్శించారు. వైసీపీ పాలనలో 74 మంది ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రాణాలు కోల్పోయారని, 5 వేల మంది క్షతగాత్రులయ్యారని బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రూ. 76 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, సామాజిక యాత్రలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనిల్ బీసీ భవన్ శిలాఫలకాలను ధ్వంసం చేశారు కానీ, బీసీ భవన్ మాత్రం నిర్మించలేకపోయారని మండిపడ్డారు. మీసం మెలవేయడం, తొడగొట్టి సవాళ్లు విసరడం తెలిసిన అనిల్కు, బీసీ భవన్ పూర్తి చేయాలని తెలియకపోవడం శోచనీయమని బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆ నాలుగు పార్టీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం

**రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్కం ఠాగూర్**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొత్తులపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చింది. మత విద్వేషం ప్రదర్శించే బీజేపీతో మేము రాజీలేని పోరాటం చేస్తాం. బీజేపీతో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతుంది.. అలాగే బీజేపీతో అక్రమ, అనైతిక బంధంలో వైఎస్సార్సీపీ ఉంది.. ఏపీలో ఈ నాలుగు పార్టీలకు వ్యతిరేకంగా ఇండియా పార్టీలతో కలిసి పోరాడతాం అంటూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్కం ఠాగూర్ తన ట్విట్టర్ ఎక్స్లో పేర్కొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తా

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గ్రామీణ రక్షిత సమగ్ర పథకాలలో వివిధ స్కీములలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చే ప్రక్రియపై ప్రభుత్వ పెద్దల దృాఎష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని కృాఎషి చేస్తారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం సలహాదారు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.





# ట్రెండ్ అవుతున్న బాయ్‌కాట్ మాల్దీవ్స్

## కొత్త అధ్యక్షుడి సరికొత్త విదేశాంగ పాలసీ కారణం
## ఎన్నికల్లో ఇండియా ఔట్ నినాదంతో మహ్మద్ ముయిజ్జు ప్రచారం

**హిందూ మహా సముద్రంలోని ద్వీపదేశమైన మాల్దీవులకు వ్యతిరేకంగా ట్విట్టర్‌లో 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' యాష్ టాగ్ ట్రెండవుతోంది. భారత వ్యతిరేక, చైనా అనుకూల వైఖరిని అవలంబిస్తూ అక్కడి నూతన అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు తీసుకొచ్చిన సరికొత్త విదేశాంగ పాలసీయే ఈ వ్యతిరేకతకు ప్రధాన కారణం. వాస్తవానికి గత ఎన్నికల్లో ఇండియా ఔట్ నినాదంతో మహ్మద్ ముయిజ్జు ప్రచారం నిర్వహించారు. తాము అధికారంలోకి వస్తే.. మాల్దీవులు నుంచి భారత సైన్యాన్ని వెనక్కి పంపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీని వివరాల్లోకి వెళితే..**

చాలా ఏళ్లపాటు ఇండియా ఫస్ట్ వైఖరితో ఉన్న మాల్దీవులు.. ఇటీవల చైనా జోక్యంతో భారత్‌కు దూరం జరగడం మొదలుపెట్టింది. తమది గణతంత్ర దేశమని.. తమ అంతరంగిక విషయాల్లో ఏ దేశం జోక్యాన్ని ఒప్పకోమని మాల్దీవులు కొత్త అధినేత చెబుతున్నారు.ముయిజ్జు సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత.. మాల్దీవుల నుంచి భారత సైన్యం వెనక్కి వెళ్లాలని కోరారు. భారతదేశానికి నైఋతి మూలన, హిందూ మహాసముద్రంలోని 1,196 పగడపు దీవుల సమాహారమే మాల్దీవులు. కేవలం 300 చదరపు కి.మీ విస్తీర్ణంగల ఈ దేశంలో ఒకప్పుడు బౌద్ధ, హిందూ సంస్కృతి అలరారినా.. కాలక్రమంలో ఇస్లాందేశంగా మారిపోయింది. చాలాకాలం స్వతంత్ర ముస్లిం రాజ్యంగా ఉన్న ఈ దేశం.. పోర్చుగీసు, బ్రిటిషర్ల పాలనలో ఉంది. 1965లో బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం పొందినా.. మూడేళ్ల పాటు సుల్తాను పాలనలో ఉన్న మాల్దీవులు.. 1968 నవంబరు 11న రిపబ్లిక్‌గా ఏర్పడింది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు నౌకలు ఇక్కడి నుంచే వెళతాయి గనుక ఈ దేశం.. వ్యూహాత్మకంగా కీలక ప్రదేశంగా గుర్తింపు పొందింది.

### మాల్దీవుల మీద కన్నేసిన చైనా

1978లో ఆ దేశాధ్యక్షుడైన మౌమూన్ అబ్దుల్ గయూమ్.. 2003 వరకు ఏకఛత్రాధిపత్యంగా ఆ దేశాన్ని పాలించాడు. ఆదినుంచి భారత్ అనుకూలుడైన గయూమ్‌ను గద్దె దించేందుకు అక్కడి సైన్యం.. 1988లో కుట్ర చేసింది. అప్పట్లో భారత దళాలు మాల్దీవులకు వెళ్లి ఆయనను కాపాడాయి. కానీ.. భౌగోళికంగా కీలక స్థానంలో ఉన్న మాల్దీవుల మీద కన్నేసిన చైనా.. గయూమ్‌ను వ్యతరిరేకించే స్థానిక రాజకీయ నాయకులను మచ్చిక చేసుకునేందుకు దశాబ్దాలుగా కృషి చేస్తూనే వచ్చింది.

### 'ఇండియా ఫస్ట్' అంటూ.

ఈ క్రమంలో 2018 నాటి ఎన్నికల్లో మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ (ఎండీపీ) అక్కడ గెలిచి, ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్ ఆ దేశాధ్యక్షుడయ్యాడు. 'ఇండియా ఫస్ట్' అంటూ.. ఆయన భారత్‌తో సాంస్కృతికంగా, ఆర్థికంగా బలమైన సంబంధాలను ఏర్పరుచుకున్నారు. సోలి అభ్యర్థన మేరకు 2019లో భారత ప్రధాని నరేంద్ర మోదీ మాల్దీవుల్లో పర్యటించినప్పుడు అక్కడి సముద్ర జలాలు, పగడపు దిబ్బలు, సముద్రపు అలలను సంయుక్తంగా అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిన హైడ్రోగ్రాఫిక్ సర్వే ఒప్పందాన్ని కూడా ఆ దేశంతో కుదుర్చుకున్నారు.

### 'ఇండియా ఔట్' నినాదపు ప్రభావం

అయితే.. అంతకుమునుపు స్నేహ సంబంధాల్లో భాగంగా మనదేశం 2010, 2013లో 2 హెలికాప్టర్లు, సెర్చ్, రెస్క్యూ ఆపరేషన్లతో పాటు వైద్య సాయం కోసం 2020లో ఒక ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆ దేశానికి బహుమతిగా ఇచ్చింది. వీటి నిర్వహణ కోసం 75 మంది భారత సైనికులు.. మాల్దీవుల్లో ఉంటూ వచ్చారు. దీనిని ఆ దేశంలో చైనా అనుకూల విపక్షాలు వ్యతిరేకిస్తూ వచ్చాయి. 2023 సెప్టెంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో.. తమ దేశం నుంచి భారత దళాలు వెనక్కి వెళ్లాలంటూ చెప్పే 'ఇండియా ఔట్' నినాదపు ప్రభావం ఎక్కువ ఉండడంతో అధికార పార్టీ ఓడిపోయి.. చైనా అనుకూల విపక్ష ప్రోగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ గెలిచి.. ఆ పార్టీ నేత మహహ్మద్ మయిజ్జు అధ్యక్షుడయ్యాడు.

### మంత్రి ఏమన్నాడంటే..



మాల్దీవుల మంత్రి అబుద్దల్లా మొహ్జుమ్ మజీద్ ట్విట్టర్‌లో మాల్దీవుల పర్యాటకాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. మాల్దీవుల పర్యాటకం నుంచి కఠినమైన పోటీని ఎదుర్కొంటుందన్నారు. భారత్‌ల మౌలిక సదుపాయాల కంటే రిస్టార్ మౌలిక సదుపాయాల కంటే మాల్దీవుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా ప్రధాని నరేంద్ర మోదీకి సైతం ట్వీట్‌ను ట్యాగ్ చేశారు. అలాగే మాల్దీవుల ఎంపీ జాహిద్ రమీజ్ లక్షద్వీప్‌లో పర్యాటకాన్ని పెంపొందించడంపై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. బీచ్ టూరిజంలో మాల్దీవులతో పోటీపడటంలో భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. అయితే ఇది మంచి అడుగు, కానీ మాతో పోటీపడడం భ్రమ అంటూ కామెంట్ చేశారు. మాల్దీవుల్లాంటి సేవలను భారత్ ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. తమ దేశం అందించే సర్వీస్‌ను ఎలా అందించగలుగుతారు..? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు? అక్కడ గదుల్లో వచ్చే వాసన పెద్ద సమస్య' అంటూ రమీజ్ ట్వీట్ చేశారు.

### పెద్ద సంఖ్యలో భారత పర్యాటకుల టికెట్ల రద్దు




భారత భూ, సముద్ర భద్రత అవసరాలకు సంబంధించి చైనా, తుర్కియే రెండూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్న నేపథ్యంలో మన ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌ను సందర్శించారు. సముద్ర టూరిజాన్ని ఇష్టపడే వారంతా ఇక మన లక్ష్యద్వీప్‌ను సందర్శించాలని కోరారు. దీనిపై మాల్దీవుల ప్రోగ్రెసివ్ పార్టీ మెంబర్ జహీద్ రమీజ్ ఎక్స్‌లో చేసిన పోస్టులు మనదేశంలో దుమారం రేపాయి.మరియమ్ షియునా.. మోదీని గేలి చేస్తూ ట్వీట్ చేసిన కాసపేటికే భారతీయుల నుంచి స్ట్రాంగ్ మెసేజ్ వెళ్లింది. పెద్ద ఎత్తున భారతీయులు తమ మాల్దీవుల పర్యటనను రద్దు చేసుకోవడం మొదలుపెట్టారు. దీంతో ఉలిక్కి పడిన మాల్దీవులు ప్రభుత్వం.. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సైతం వెనుకాడబోమని తెలిపింది. రమీజ్ పోస్టులపై భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఎక్స్‌లో లక్షద్వీప్ వర్సెస్ మాల్దీవ్స్‌గా మారింది. ఇకపై భారతీయులు.. మాల్దీవులకు వెళ్లకుండా లక్షద్వీప్‌కు వెళ్లాలని నెటిజన్లు పిలుపునివ్వటంతో 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' ట్రెండింగ్‌గా మారింది. దీనిని బలపరుస్తూ.. పెద్ద సంఖ్యలో భారత పర్యాటకులు తమ మాల్దీవుల టికెట్లను రద్దు చేసుకుంటున్నారు.

### రంగంలోకి బాలీవుడ్ సెలబ్రిటీలు



బాయ్‌కట్ మాల్దీవ్ ట్రెండ్‌కి మద్దతు ఇస్తూ కొందరు సెలెబ్రిటీలు రంగంలోకి దిగారు. మాల్దీవులకు చెందిన ప్రముఖ ప్రజాప్రతినిధులు భారతీయులపై ద్వేషపూరిత, జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తున్నారని.. అత్యధిక సంఖ్యలో పర్యాటకులను పంపే దేశం పట్ల వాళ్లు ఇలా ప్రవర్తించడం ఆశ్చర్యానికి గురి చేస్తోందని అక్షయ్ కుమార్ అన్నారు. పొరుగువారితో మనం మంచిగా వ్యవహరి స్తుంటే, వాళ్లు మాత్రం ద్వేషం ప్రదర్శిస్తున్నారని.. మన స్వంత పర్యాటకానికి మద్దతివ్వాలని నిర్ణయించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. నటి శ్రద్ధా కపూర్ సైతం.. లక్షద్వీప్‌లో అందమైన బీచ్‌లు, తీరప్రాంతాలు ఉన్నాయని, సెలవుల్లో తాను అక్కడికే వెళ్లాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా తెలిపింది. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ కూడా ఈ ట్రెండ్‌లోకి దిగి.. లక్షద్వీప్‌లోని అందమైన బీచ్‌ల్లో ప్రధాని మోదీ సందర్శించడం చూసి ఆనందంగా ఉందని, ఇది మన భారత్‌లోనే ఉండటం సంతోషకరమైన విషయమని చెప్పారు. ఇలా ఇతర సెలెబ్రిటీలు లక్షద్వీప్‌కి మద్దతుగా ట్వీట్ చేస్తూ.. మాల్దీవులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు.



### తుర్కియే నుంచి దిగుమతులు

బాధ్యతలు చేపట్టిన వెంటనే మయిజ్జు.. 2019 నాటి హైడ్రో గ్రాఫిక్ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మాల్దీవుల్లో మోహరించిన తన సైనికులను ఉపసంహరించుకోవడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని కూడా ముయిజ్జు ప్రకటించారు. కొత్త అధ్యక్షుడిగా అన్ని విధాలా అండగా నిలుస్తున్న భారత్‌లో కాకుండా.. భారత్‌ను వ్యతిరికిస్తున్న తుర్కియే(టర్కీ)ని తన తొలి పర్యటన కోసం ఎంచుకున్నారు. అక్కడ మాల్దీవుల రాయబార కార్యాలయాన్ని ప్రారంభించి.. ఇకపై తమ రోజువారీ అవసరాలన్నీ తుర్కియే నుంచి దిగుమతి చేసుకుంటామని, ఆ దేశపు పెట్టుబడులను ఆహ్వానిస్తామని ప్రకటించారు. అధ్యక్షుడు పర్యటన ముగించి మాల్దీవులకు చేరగానే.. చైనా నేతృత్వంలోని 'చైనా-ఇండియా ఫోరమ్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్' సమావేశంలో పాల్గొనేందుకు మాల్దీవుల ఉపాధ్యక్షుడు.. హుస్సేన్ మొహమ్మద్ లతీఫ్ చైనాలో పర్యటించారు. నిజానికి మాల్దీవుల్లో ఒకదీవిని 50 ఏళ్ల కాలానికి రూ. 33 కోట్లు చెల్లించి 2016లో చైనా లీజుకు తీసుకుంది. చైనా ప్రారంభించిన.. బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్‌కు కూడా మాల్దీవులు బహిరంగంగా మద్దతు పలికింది. తాజాగా.. అక్కడ ప్రభుత్వం మారిన తర్వాత చైనా నౌకాదళం మాల్దీవులలో తన ప్రభావాన్ని పెంచుకునే పనిలో ఉంది.

**– ఎవిఎస్ సత్య, హైదరాబాద్**



### మాల్దీవులకు చెక్ పెట్టేలా ప్రధాని

మాల్దీవులకు చెక్ పెట్టేలా ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించి.. అక్కడి బీచ్‌ల్లో ఫొటోలు దిగిన సంగతి తెలిసిందే. మన లక్షద్వీప్.. పొరుగున ఉన్న మాల్దీవులకు ఏమాత్రం తక్కువ కాదని ప్రధాని పర్యటన తర్వాత జనాలు అభిప్రాయపడ్డారు. ఇటీవల మారుతున్న పరిణామాల నేపథ్యంలో.. భారత పర్యాటకులు మాల్దీవులను కాదని.. లక్షద్వీప్ వైపు ఆకర్షితులయ్యే సూచనలు కనిపించాయి. లక్షద్వీప్‌లో ప్రధాని మోదీ దిగిన ఫొటోలు వైరల్ కావడంతో.. భారత్ ఆంతర్యం అర్థమైన మాల్దీవుల ప్రభుత్వ ఉలిక్కి పడింది. మాల్దీవుల మంత్రి మరియమ్ షియునా ప్రధాని మోదీని కించపరిచేలా ట్వీట్ చేసింది. మాల్దీవుల మంత్రి వ్యాఖ్యలు భారతీయులకు ఆగ్రహం కలిగించాయి.



సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
సోమవారం
8 జనవరి 2024



# తిరగబడరాసామి చిత్రీకరణ పూర్తి



రాజ్ తరుణ్, ఎ ఎస్ రవికుమార్ చౌదరి, సురక్ష్ ఎంటర్టైన్మెంట్ 'తిరగబడరసామీ' షూటింగ్ పూర్తి ఫిబ్రవరిలో విడుదల యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్టైన్మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం సింహభాగం తెలంగాణ రాష్ట్రం లోని జహీరాబాద్లో సరికొత్త లోకేషన్స్ లో చిత్రీకరణ జరుపుకొని, షూటింగ్ ని పూర్తి చేసుకుంది. యువతని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. హిందీ బిగ్ బాస్ తో యావత్ భారతాన్ని అలరిస్తున్న మనరా చోప్రా ఈ చిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబోతుంది. ఈ చిత్రంలో మకరంద్ దేశ్పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృథ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి యువతని ఉర్రూతలూగించే పాటలు, అద్భుతమైన నేపథ్య సంగీతం అందిస్తున్నారు సంగీత దర్శకుడు జేబీ. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఫిబ్రవరి మొదటి వారంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# స్టన్నయ్యేలా గుంటూరు కారం



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గుంటూరు కారం' మూవీ ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. రిలీజ్ టైమ్ దగ్గర పడుతుండడంతో మూవీ టీం బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ తో సినిమాపై ఆడియన్స్ లో విపరీతమైన అంచనాలను పెంచేస్తోంది. ముఖ్యంగా మహేష్ ఫ్యాన్స్ అయితే గుంటూరు కారం లో వింటేజ్ మహేష్ ని చూసేందుకు ఎంతో ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందనను అందుకున్నాయి. కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమాలో మహేష్ ఊర మాస్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. సినిమా నుంచి మరికొద్ది గంటల్లో విడుదలవుతున్న ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఎక్సైటింగ్ గా వెయిట్ చేస్తున్న తరుణంలో సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. అదేంటంటే, గుంటూరు కారంలో మహేష్ ఎంట్రీ సీన్ ని త్రివిక్రమ్ నెక్స్ట లెవెల్ లో ప్లాన్ చేశారట. తాజా సమాచారం ప్రకారం రెడ్ కలర్ థార్ జీప్ నుంచి స్టయిల్ గా దిగుతూ మహేష్ ఎంట్రీ ఇస్తాడట. మహేష్ ఎంట్రీ తో ఫ్యాన్స్ కి పూనకాలు గ్యారెంటీ అని చెబుతున్నారు. దీంతో ఈ న్యూస్ కాస్త సోషల్ మీడియా అంతటా వైరల్ గా మారింది. ఇక రీసెంట్ గానే సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాకి యు/ఎ సర్టిఫికేట్ వచ్చింది. త్రివిక్రమ్ గత సినిమాలకి భిన్నంగా 'గుంటూరు కారం' ఉంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమా అంతా మంచి మాస్ ఎలిమెంట్స్, ఎంటర్టైన్మెంట్ తో పాటూ హై ఎమోషనల్ సీన్స్ తో అన్ని వర్గాల ఆడియన్స్ ని మెప్పించేలా ఉంటుందని తెలుస్తోంది. అతడు, ఖలేజా వంటి సినిమాల తర్వాత మహేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్లో వస్తున్న మూడవ సినిమా ఇది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమాలో మహేష్ కి జోడిగా శ్రీ లీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, రావు రమేష్, జగపతిబాబు, ఈశ్వరి రావు, రఘుబాబు, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో పోషిస్తున్నారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరించారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

# ఐ హేట్ యు.. రిలీజ్‌కు సన్నాహాలు



అథర్వ ఫేమ్ కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం ఐ హేట్ యు. బి.లోకనాథం సమర్పణలో శ్రీ గాయత్రి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నాగరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజి రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. ఈ సందర్భంగా..చిత్ర నిర్మాత నాగరాజ్ మాట్లాడుతూ మా ఐ హేట్ యు చిత్రం లవ్ సైకలాజికల్ చిత్రంగా ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. డిఫరెంట్ సబ్జెక్ట్తో డైరెక్టర్ అంజిరామ్గారు సినిమాను చక్కగా తెరకెక్కించారు. కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ సహా అందరూ నటీనటుల, టెక్నీషియన్స్ చక్కటి సహకారాన్ని అందించటంతో అనుకున్న ప్లానింగ్ ప్రకారం మూవీని పూర్తి చేశాం. అందరికీ థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేమలో కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్ను అనౌన్స్ చేస్తాం అన్నారు.

# ప్లాంట్‌మాన్ హిట్ చేసినందుకు థ్యాంక్స్



కాలింగ్ బెల్, రాక్షసి వంటి హారర్ మూవీస్ని డెరెక్ట్ చేసిన పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో డి.ఎం. యూనివర్సల్ స్టూడియోస్ పతాకంపై నిర్మించిన చిత్రం ప్లాంట్ మాన్. చంద్ర శేఖర్, సోనాలి జంటగా కె.సంతోష్బాబు దర్శకత్వంలో రూపొందిన సైంటిఫిక్ కామెడీ ఎంటర్టైనర్ ఇది. ఇటీవల విడుదలైన ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణ పొందుతూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో తమ చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది చిత్ర యూనిట్. ఈ సమావేశంలో చంద్రశేఖర్, సోనాలి, నిర్మాత పన్నా రాయల్, దర్శకుడు కె.సంతోష్బాబు, బేబి ప్రేక్షిత, అక్కం బాలరాజు, అశోక్వర్ధన్, రచయిత సాయికృష్ణ, తడివేలు, బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ మా గురువుగారు బి.ఎ.రాజుగారి పుట్టినరోజు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీస్సులు ఉంటాయి. కాలింగ్ బెల్ నుంచి నన్ను ఎంతో సపోర్ట్ చేశారు.

# మీనాక్షికి తిరుగుండదు



మీనాక్షి చౌదరి.. డాక్టర్ అయిన ఈ అమ్మడు తొలిసారి ఇచ్చట వాహనములు నిలుపరాదు అంటూ సినీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ తర్వాత రవితేజ సరసన ఖిలాడి చిత్రంలో నటించింది. అయినా ఈ భామకు సరైనా హిట్ పడలేదు. అడవి శేష్ సూపర్ హిట్ మూవీ హిట్–2లో నటించినా.. అనుకున్నంత స్థాయిలో అవకాశాలు దక్కించుకోలేకపోయింది. అందం, టాలెంట్ ఉన్నా టాలీవుడ్ లో ఛాన్సులు అందుకోలేకపోయింది. కానీ అనూహ్యంగా సూపర్ స్టార్ మహేశ్ బాబు సరసన గుంటూరు కారం మూవీలో నటించే సూపర్ ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాలో మొదట హీరోయిన్ గా పూజా హెగ్డేను అనుకున్న సంగతి తెలిసిందే. ఆమె తప్పుకోవడంతో మీనాక్షి చౌదరిని తీసుకున్నారు. దీంతో ఆమె స్టార్ హీరోయిన్ క్రేజ్ కొట్టేసింది. ఇటీవల గుంటూరు కారం నుంచి మీనాక్షి చౌదరి లుక్ కూడా బయటకు వచ్చింది. అందులో పల్లెటూరి అమ్మాయిలా లంగావోణీ వేసుకుని చాలా అందంగా కనిపించింది. ఈ సినిమాలో ఆమె మహేశ్ బాబుకు మరదలుగా నటించిందని సమాచారం. ఈ మూవీలో శ్రీలీల మెయిన్ హీరోయిన్ అయినప్పటికీ ఈమె పాత్రకు ఫుల్ స్కోప్ ఉందట. దీంతో ఈ సినిమాపై మీనాక్షి చాలా హోప్స్ పెట్టుకుందట. ఇప్పటి వరకు పెద్ద సక్సెస్ అందుకోపోయిన ఈ బ్యూటీ.. వరుస అవకాశాలతో బిజీగా మారాలని చూస్తోందట. మొన్నటి వరకు కూడా మీనాక్షి చౌదరి పేరు జనాలకు పెద్దగా తెలియకపోయినా.. ఒక్క మహేశ్ మూవీతో ఫుల్ ఫేమస్ అయిందని నెటిజన్లు అంటున్నారు. మహేశ్ సరసన నటించాక ఫేట్ మారిపోనుందని, ఈ సినిమా ఆమె కెరీర్ దశను మార్చేస్తుందని చెబుతున్నారు. మరోవైపు, ఈ బ్యూటీ.. టాలీవుడ్ లో జాక్ పాట్ ఆఫర్ అందుకుందనే వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రామ్ చరణ్ – బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కనున్న ఆర్ సీ 16 సినిమాలోను సెకండ్ హీరోయిన్ గా ఈ భామ సెలెక్ట్ అయిందట.

# 2023లో దివికేగిన తారలు

2023వ సంవత్సరం ఇండియా వ్యాప్తంగా ఉన్న సినీ పరిశ్రమల్లో ఎంతో మందికి కొత్త జీవితాన్ని ఇచ్చింది. ముఖ్యంగా ఈ ఏడాది తమ జీవితాల్లో కొత్త వెలుగులను తెచ్చుకున్నారు. అదే సమయంలో అన్ని ఇండస్ట్రీల్లోనూ చాలా మంది ప్రముఖులు ప్రాణాలు కోల్పోయారు. అందులోనూ తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ఎంతో మంది స్టార్లు మరణించారు. ఈ ఏడాది కొద్ది రోజుల్లోనే ముగియనుంది. ఈ నేపథ్యంలో 2023లో ప్రాణాలు కోల్పోయిన టాలీవుడ్ ప్రముఖులను ఓ సారి గుర్తు చేసుకుందాం పదండి



విజయ్‌కాంత్

## విజయ్ కాంత్ వింటే కన్నీళ్లు ఆగవు..

2023వ సంవత్సరంలో సుధీర్ వర్మ (34) అనే నటుడి మరణంతో టాలీవుడ్‌లో విషాదాలు ప్రారంభం అయ్యాయి. 'సెకండ్ హ్యాండ్', 'కుందనపు బొమ్మ' వంటి సినిమాల్లో నటించిన అతడు జనవరి ఆరంభంలో మరణించారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ఆయన వైజాగ్‌లోని తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ న్యూస్ అప్పుడు సెన్సేషన్ అయింది.

ఈ ఏడాది టాలీవుడ్‌లో లెజెండరీ నటీమణులు కూడా మరణించారు. అందులో సీనియర్ నటి జమున ఒకరు. సుదీర్ఘ కాలం పాటు టాలీవుడ్‌లో తనదైన చిత్రాలతో సందడి చేసిన ఆమె.. కొంత కాలంగా వృద్ధాప్య పరమైన సమస్యలతో ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలోనే 2023, జనవరి 27వ తేదీన ఆమె తుదిశ్వాసను విడిచారు.

అలాగే, దాదాపు ఆరు దశాబ్దాల పాటు తనదైన చిత్రాలతో అలరించిన కళాతపస్వీ కే విశ్వనాథ్ ఫిబ్రవరి 2వ తేదీన కన్నుమూశారు. కొంత కాలం పాటు అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడిన ఆయన.. తీవ్ర అస్వస్థతకు గురై ఓ ఆస్పత్రిలో తుదిశ్వాసను విడిచారు.

నందమూరి ఫ్యామిలీ నుంచి సినిమాల్లోకి వచ్చి తనదైన చిత్రాలతో అలరించిన తారకరత్న కూడా ఈ ఏడాది కన్నుమూశారు. ఓ ర్యాలీలో పాల్గొన్న సమయంలో గుండెపోటుకు గురైన ఆయన.. దాదాపు 23 రోజుల పాటు మృత్యువుతో పోరాటం చేశారు. కానీ, ఇందులో ఓడిపోయి ఫిబ్రవరి 18వ తేదీన తుదిశ్వాసను విడిచారు.



చంద్రమోహన్



జమున

తెలుగు ప్రేక్షకులకు తనదైన సంగీతంతో మజాను అందించిన రాజ్ మే 21న తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కన్నుమూశారు. ఈయన కోటితో కలిసి ఎన్నో చిత్రాలకు అదిరిపోయే పాటను అందించిన విషయం తెలిసిందే.

చాలా ఏళ్ల పాటు టాలీవుడ్‌లో గుర్తుండిపోయే పాత్రలను చేస్తూ అలరించిన సీనియర్ నటుడు శరత్ బాబు కూడా ఈ ఏడాదిలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లారు. చాలా కాలం పాటు కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యలతో బాధపడిన ఆయన.. మే 22న మరణించిన విషయం తెలిసిందే.

కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా సెన్సేషన్‌గా ఫేమస్ అయిన రాకేష్ మాస్టర్ ఈ ఏడాది జూన్ 18న కన్నుమూశారు. ఈయన 'ఆట', 'ఢీ' వంటి రియాల్టీ షోల ద్వారా కెరీర్‌ను మొదలు పెట్టారు. ఇలా 1500కి పైగా సినిమాలకు కొరియోగ్రాఫర్గా పనిచేశారు.

దాదాపు ఐదు దశాబ్దాలకు పైగానే తనదైన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరించిన దిగ్గజ నటుడు చంద్రమోహన్.. గుండెపోటు కారణంగా నవంబర్ 11వ తేదీన హైదరాబాద్లోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తద్వారా సినీ పరిశ్రమకు తీరని లోటును మిగిల్చారు.

వీళ్లు మాత్రమే కాదు.. ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రీనివాస మూర్తి జనవరి 27 న హార్ట్ ఎటాక్‌తో కన్నుమూశారు. అలాగే, గాయని వాణీ జయరాం (77) కూడా అనారోగ్య కారణాలతో ఫిబ్రవరి 4వ తేదీన కన్నుమూశారు. అంతేకాదు, ప్రముఖ హాస్య నటులు, క్యారెక్టర్ ఆర్టిస్ట్ మనోబాల, ప్రముఖ తమిళ కమెడియన్ మయిల్ సామి, భోజ్ పురి నటి ఆకాంక్ష దుబే, హిందీ సీరియల్ నటుడు ఆదిత్య సింగ్ రాజ్‌పుత్ సహా ఎంతో మంది ప్రముఖులు 2023లో కన్నుమూశారు. ఇక, తాజాగా కోలీవుడ్ స్టార్ విజయ్‌కాంత్ కూడా నేడు (డిసెంబర్ 28) మరణించారు.



మనోబాల (కమెడియన్)



రాజ్ (మ్యూజిక్ డైరెక్టర్)



శరత్‌బాబు



కె.విశ్వనాధ్



తారక్‌రత్న



సుధీర్‌వర్మ



వాణీజయరాం(సింగర్)



ఆదిత్యసింగ్ రాజ్‌పుత్(బాలీవుడ్)

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.